RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:71 MONDAY,10 AUGUST ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :71 సోమవారం, ఆగష్టు 10, 2026, పేజీలు -12 వెల :2

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## హైదరాబాద్‌లో 40 లక్షల ఓట్లు గల్లంతు?




- హైదరాబాద్‌లో భారీగా తగ్గనున్న ఓటర్ల సంఖ్య
- సుమారు 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగింపు అంచనా
- సొంతూరిలో ఓటు హక్కుకే వలసదారుల మొగ్గు
- సనత్‌నగర్‌లో అత్యధికంగా 45శాతం ఓట్ల రద్దుకు అవకాశం
- ఆగస్టు 17న విడుదల కానున్న ముసాయిదా ఓటర్ల జాబితా

తెలంగాణ పత్రిక : రాజధాని హైదరాబాద్ నగరంలో ఓటర్ల సంఖ్యలో భారీ మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే కారణంగా గ్రేటర్ పరిధిలో ఏకంగా 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రేపటితో ఈ సర్వే కార్యక్రమం ముగియ నుండగా, నిన్నటి వరకు ఉన్న సమాచారం ప్రకారం రాజధానిలోని మూడు జిల్లాల పరిధిలో ఉన్న 28 మిగతా2లో

## కేటీఆర్ పాదయాత్రకు రంగం సిద్ధం

# గులాబీ శ్రేణుల్లో నూతనోత్సాహం..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి:

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి తీవ్ర ఉత్కంఠభరిత వాతావరణం నెలకొనే సూచనలు స్పష్టంగా కనిపిస్తు న్నాయి. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న భారత్ రాష్ట్ర సమితి పార్టీని మరి ంత దూకుడుగా ముందుకు నడిపించేందుకు, క్షేత్రస్థాయి కార్యకర్తలలో నూతనోత్సాహం నింపేందుకు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు ప్రజాక్షేత్రం లోకి దిగుతు న్నారు. ఇందులో భాగంగా త్వరలోనే ఆయన రాష్ట్రవ్యాప్తంగా పాద యాత్ర చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్న ట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రస్తుత రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్య లు మరియు ప్రభుత్వ విధానాలపై నేరుగా ప్రజల్లోకి వెళ్లి చైతన్యం తెచ్చేందుకు ఈ పాద యాత్ర అత్యంత కీలక వేదికగా మారనుందని మిగతా2లో



## స్వాతంత్ర్య పోరాటానికి 'క్విట్ ఇండియా' కొత్త శక్తినిచ్చింది

- క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చిందన్న ప్రధాని
- ఉద్యమకారుల ధైర్యసాహసాలు, త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య
- 'డూ ఆర్ డై' సంకల్పాన్ని దేశప్రజల్లో నింపిందని గుర్తు చేసుకున్న అమిత్ షా
- ఉద్యమకారులకు నివాళు లర్పించిన ప్రధాని, కేంద్ర హోంమంత్రి, యూపీ సీఎం

తెలంగాణ పత్రిక : చారిత్రాత్మక క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య సంగ్రామానికి కొత్త శక్తిని అందిం చిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఉద్యమ వార్షి కోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన స్వాతంత్ర్య సమరయోధు లకు ఘనంగా నివాళులర్పించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలు రాబోయే తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ప్రధాని పేర్కొన్నారు. ఆగస్టు విప్లవంలో పాల్గొన్న నేతలను, సమరయోధు లను స్మరించుకుంటూ ప్రధాని మోదీ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. "మహాత్మా గాంధీ నాయకత్వ స్ఫూర్తితో ప్రారంభమైన మిగతా2లో

## నాగార్జునసాగర్‌లో వరుణ యాగం



### హాజరుకానున్న సీఎం రేవంత్

తెలంగాణ పత్రిక: నాగార్జునసాగర్‌లో నిర్వహించే వరుణ యాగంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. సాగర్ విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో ఈ యాగం నిర్వహించనున్నారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరుకాను న్నారు. మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో సీఎం బయలుదేరనున్నారు. 2.45 గంటలకు మిగతా2లో

## సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా సైబర్ నేరాలు

### 19 నెలల్లో వృద్ధుల నుంచి రూ.102 కోట్లు కాజేసిన కేటుగాళ్లు

### అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ పిలుపు



వృద్ధులే టార్గెట్‌గా సైబర్ నేరగాళ్లు భారీ మోసాలకు పాల్పడుతున్నారని.. అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ సూచించారు. 2లో

## ప్రజాస్వామ్యంలో ఎంతటి వారైనా మెడలు వంచక తప్పదు



తెలంగాణ పత్రిక : క్విట్ ఇండియా గొప్పతనాన్ని యువతరం తెలుసుకోవాల్సి ఉందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో క్విట్ ఇండియా కీలక ఘట్టమని అభివర్ణించారు. మిగతా2లో

## చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా మారుస్తాం




తెలంగాణ పత్రిక : తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా మారుస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ప్రతి ఏటా బోనాల ఉత్సవాలకు మిగతా2లో



## పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి కేసీఆర్ పరామర్శ 2

నల్లబెల్లిలో దివంగత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్

రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం చెక్కులు అందజేత

సుదర్శన్‌రెడ్డితో అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగం

పార్టీ అండగా ఉంటుందని కుటుంబానికి భరోసా



## కుమురం భీమ్ ఆశయాల సాధనకు అందరూ ఐక్యంగా కృషి చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 9: కుమురం భీమ్ ఆశయాల సాధనకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. ఆదివారం అశ్వారావు పేటలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో మంత్రి సీతక్క, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, పాల్గొన్నారు. స్థానిక కూడలిలో కుమురం భీమ్ విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మన జాతి ఔన్నత్యాన్ని, జాతి కీర్తిని మన హక్కులను కాపాడినటువంటి మహనీయుడి విగ్రహావిష్కరణ చేయడం సంతోషకరమని తెలిపారు. మన చరిత్ర పోరాటాల మిగతా2లో

# కేటీఆర్ పాదయాత్రకు రంగం సిద్ధం గులాబీ శ్రేణుల్లో నూతనోత్సాహం..!

ఈ పాదయాత్ర అత్యంత కీలక వేదికగా మారనుందని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం మరియు ప్రజా సమస్యలపై ప్రత్యక్ష పోరాటాలు నిర్వహించడమే లక్ష్యంగా ఈ ప్రయాణ ప్రణాళిక తయారవుతున్నట్లు తెలుస్తోంది. ఈ పాదయాత్రకు సంబంధించిన సమగ్ర కాలపట్టిక త్వరలోనే అధికారికంగా వెలువడే అవకాశం ఉంది.




ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులకు శ్రీకారం చుట్టనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం, ఈ పాదయాత్ర కేవలం రాజకీయ ప్రచారం మాత్రమే కాకుండా, ప్రభుత్వ లోపాలను ఎండగట్టే అస్త్రంగా మారనుంది. అంతర్జాల సామాజిక మాధ్యమాల్లోనూ ఈ వార్తకు సంబంధించిన చర్చలు విపరీతంగా సాగుతుండటంతో, పార్టీ శ్రేణుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అధికార పక్షంపై ప్రజాక్షేత్రంలో గట్టిగా పోరాడేందుకు పార్టీ అధిష్టానం సిద్ధమవుతున్న సంకేతాలు ఈ పాదయాత్ర ద్వారా స్పష్టమవుతున్నాయి.

## ప్రజాస్వామ్యంలో ఎంతటి వారైనా మెడలు వంచక తప్పదు

అయితే ప్రస్తుతం దేశంలో మహాత్మా గాంధీ,మాజీ ప్రధాని నెహ్రూను మరిపించే ప్రయత్నం జరుగుతుం దని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సర్దార్ పటేల్‌ను బీజేపీ సొంతం చేసు కునే ప్రయత్నం చేస్తుందని అసహనం వ్యక్తం చేశా రు. రాజ్యాంగానికి తూట్లు పొడిచే వారికి క్విట్ చెప్పా ల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రజా స్వా మ్యంలో ఎంతటి వారైనా మెడలు వంచక తప్పదని అన్నారు.దేశానికి స్వాతంత్ర్యం రావటానికి గల కారణాలను యువత అధ్యయనం చేయాలని అభిప్రా యపడ్డారు.దేశం ఆశ్చర్యం పోయేలా తెలంగాణ లో అభివృద్ధి, సంక్షేమం జరుగుతున్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉందని..ఆ సమయంలో రాష్ట్రాన్ని ఏం ఉద్ధరించ లేదని విమర్శిం చారు.ఉద్యోగాల విషయంలో బీఆర్ఎస్ నేతల చేస్తున్న ప్రగల్భాలు హాస్యాస్పదమని అన్నారు. సద్వి మర్శ చేయండి..అంతే కానీ,అసత్యాలు మాట్లాడకం డంటూ ప్రతిపక్షాలను తీవ్ర స్వరంతో హెచ్చరించారు. అభివృద్ధి, సంక్షేమం..వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకొస్తుందని ఆయన జోస్యం చెప్పారు.కార్యకర్తల కష్టాన్ని మరిచిపోమని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.సర్ ప్రక్రియలో ఓట్లు తొలగించే కార్యక్రమం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు ఓట్ల తొలగింపును అడ్డుకొని అర్హత కలిగిన ఓటును కాపాడుతున్నామని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కుల వివక్ష లేకుండా పోరాటం చేస్తున్నామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

## హైదరాబాద్‌లో 40 లక్షల ఓట్లు గల్లంతు?

రాజధాని హైదరాబాద్ నగరంలో ఓటర్ల సంఖ్యలో భారీ మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే కారణంగా గ్రేటర్ పరిధిలో ఏకంగా 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రేపటితో ఈ సర్వే కార్యక్రమం ముగియనుండగా, నిన్నటి వరకు ఉన్న సమాచారం ప్రకారం రాజధానిలోని మూడు జిల్లాల పరిధిలో ఉన్న 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 1.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో దాదాపు మూడో వంతు ఓట్లు రద్దయ్యే సూచనలు కనిపిస్తుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ సెలవులు ఉన్నప్పటికీ ఆది, సోమవారాల్లో బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓ) నుంచి ఉన్నతాధికారుల వరకు విధుల్లోనే ఉంటారని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఎన్యుమ‌రేషన్ ఫారాలను సమర్పించని ఓటర్లు ఎవరైనా ఉంటే వెంటనే అందజేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే పూర్తి చేసి, ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించేందుకు అధికారులు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

**సనత్‌నగర్‌లో సగానికి పైగా ఓట్లు రద్దు!**

ఓట్ల తొలగింపు ప్రభావం దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఇది అత్యధికంగా ఉంది. ముఖ్యంగా సనత్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 2,54,030 ఓట్లు ఉండగా, వాటిలో ఏకంగా 1.16 లక్షల ఓట్లు (45.68%) రద్దయ్యే అవకాశం ఉందని అంచనా. అదేవిధంగా జూబ్లీహిల్స్‌లో 44.21%, ఎల్బీనగర్‌లో 42.19%, ఉప్పల్‌లో 40.05%, మహేశ్వరంలో 40.03% ఓట్లు జాబితా నుంచి తొలగిపోవచ్చని అధికారులు చెబుతున్నారు. అత్యల్పంగా ఇబ్రహీంపట్నంలో 21.43% ఓట్లు రద్దయ్యే అవకాశం ఉంది. రాబోయే రెండు రోజుల్లో ఈ సంఖ్యల్లో స్వల్ప మార్పులు మాత్రమే ఉండొచ్చని భావిస్తున్నారు.

**ఓట్ల తొలగింపునకు కారణాలేంటి?**

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి, ఇతర అవసరాల కోసం ప్రతిరోజూ వేలాది మంది హైదరాబాద్‌కు వలస వస్తుంటారు. ఇక్కడే స్థిరపడి ఓటరుగా నమోదు చేసుకుంటారు. అయితే, ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఓటరు సర్వే జరుగుతున్న నేపథ్యంలో.. సొంత ఊరితో పాటు హైదరాబాద్‌లోనూ ఓటు హక్కు ఉన్నవారు తమ ఓటును సొంతూరిలోనే కొనసాగించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో నగరంలో ఎన్యుమరేషన్ ఫారాలను చాలామంది అధికారులకు తిరిగి ఇవ్వలేదని తెలుస్తోంది. ఇదే ఓట్ల సంఖ్య భారీగా తగ్గడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. మరోవైపు కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమకు ఇప్పటికీ ఎన్యుమరేషన్ ఫారాలు అందలేదని లక్షలాది మంది ఓటర్లు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారంతా ఆన్‌లైన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. సోమవారం గడువు ముగిసిన తర్వాత తుది లెక్కలు తేలనుండగా, ఆగస్టు 17న వెలువడనున్న ముసాయిదా జాబితాపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా సైబర్ నేరాలు

19 నెలల్లో సీనియర్ సిటిజన్ల నుంచి రూ.102.02 కోట్లను సైబర్ క్రిమినల్స్ కాజేశారని పేర్కొన్నారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల పరిధిలో 19 నెలల్లో 403 కేసులు నమోదు చేశామని వెల్లడించారు. ఆదివా రం హైదరాబాద్‌లో మీడియాతో సీపీ సజ్జనార్ మాట్లా డారు. 2025 జనవరి నుంచి 2026 జులై 31వ తేదీ వరకు గణాంకాలను వెల్లడించారు. ట్రేడింగ్ ఫ్రాడ్‌లలో రూ.55.88 కోట్లను బాధితులు నష్టపోయారని తెలిపారు. ట్రేడింగ్ మోసాలకు సంబంధించి 113 కేసులు నమోదు చేశామని చెప్పుకొచ్చారు. వాట్సాప్, టెలిగ్రామ్‌లలో పార్ట్ టైమ్ జాబ్స్, భారీ లాభాల పేరుతో సైబర్ క్రిమినల్స్ వల వేస్తారని పేర్కొన్నారు.

**నకిలీ యాప్‌లతో డబ్బులు కాజేస్తారు..**

నకిలీ యాప్‌లలో లాభాలు వచ్చినట్లుగా సైబర్ క్రిమినల్స్ చూపించి డబ్బులు కాజేస్తారని సీపీ సజ్జనార్ వెల్లడించా రు. డిజిటల్ అరెస్ట్ పేరుతో 69 కేసులు నమోదయ్యా యని తెలిపారు. రూ.31.93 కోట్లను వృద్ధులు నష్టపో యారని చెప్పారు. పోలీస్, సీబీఐ ఈడీ, కస్టమ్స్ అధికారు లమంటూ వీడియో కాల్స్ చేసి ఆయా కేసులు, అరెస్టుల పేరుతో బెదిరించి భారీగా సైబర్ కేటుగాళ్లు డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఓటీపీ మోసాల్లో 115 కేసులు నమోదు చేశామని.. ఈ కేసులో రూ.4.94 కోట్లను వృద్ధులు పోగొట్టుకున్నారని వెల్లడించారు. ఆకర్షణీయమైన వడ్డీల పేరుతో ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌లు చేస్తున్నారని చెప్పారు.పెట్టుబడి మోసాల్లో 22 కేసులు నమోదు చేశామని తెలిపారు. దీని ద్వారా రూ. 2.79 కోట్లను బాధితులు నష్టపోయారని చెప్పారు. డేటింగ్ ఫ్రాడ్, హనీట్రాప్‌లతోనూ వృద్ధులకు వల వేస్తున్నారని తెలిపారు.

**సోషల్ మీడియా, డేటింగ్ యాప్‌ల ద్వారా పరిచయాలు..**

7 కేసుల్లో రూ.70.11 లక్షలకు పైగా వృద్ధులు పోగొట్టుకున్నారని సీపీ సజ్జనార్ అన్నారు. ఒంటరితనాన్ని సైబర్ క్రిమినల్స్ ఆసరాగా చేసుకుని సోషల్ మీడియా, డేటింగ్ యాప్‌ల ద్వారా పరిచయాలు పెంచుకుంటున్నారని తెలిపారు. గిఫ్టులు, కస్టమ్స్ డ్యూటీ, అత్యవసర ఖర్చుల పేరుతో డబ్బులు దోపిడీ చేస్తున్నారని అన్నారు. పరువు పోతుందనే భయంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయలేదని చెప్పారు. మరోవైపు పోలీసులు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారని.. దీని ద్వారా సీనియర్ సిటిజన్ల సైబర్ మోసాలు తగ్గాయని వెల్లడించారు.

**సొమ్ము రికవరీకి చర్యలు..**

2025లో 285 కేసులు నమోదయ్యాయని సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ కేసుల్లో రూ. 71.81 కోట్లను బాధితులు నష్టపోయారని అన్నారు. 2026 తొలి 7 నెలల్లో 118 కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. ఈ కేసులో రూ.30.20 కోట్లను బాధితులు నష్టపోయారని చెప్పారు. నెలకు సగటున 24 కేసుల నుంచి 17 వరకు తగ్గాయని అన్నారు. బాధితుల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే బ్యాంక్ ఖాతాలు ఫ్రీజ్ చేస్తూ చర్యలు చేపడుతున్నామని వివరించారు. సొమ్ము రికవరీకి త్వరితగతిన సైబర్ క్రైమ్ పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. వృద్ధుల ఫోన్ వినియోగం, బ్యాంక్ లావాదేవీలపై పిల్లల పర్యవేక్షణ అవసరమని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## కుమురం భీమ్ ఆశయాల సాధనకు అందరూ ఐక్యంగా కృషి చేయాలి

మన చరిత్ర పోరాటాల చరిత్ర అని మంత్రి సీతక్క అభివర్ణించారు. అడవిలో మన పూర్వీకులు జీవనం మొదలుపెట్టిన నాటినుంచి చెట్టుతో, పుట్టతో, వానలతో, వరదలతో, జంతువులతో పోరాడుతూ ఇక్కడి దాకా వచ్చామని వివరించారు. మరి పోరాటాల చరిత్రలో కాకతీయులకు వ్యతిరేకంగా పోరాడిన సమ్మక్క- సారలమ్మ నుంచి బ్రిటిష్ కాలంలో పోరాడినటు వంటి కుమురం భీమ్ వరకు ఎంతో స్ఫూర్తి పొందామని చెప్పుకొచ్చారు. రాజ్యాంగంలో చూస్తే మనకు ప్రత్యేక స్వయం ప్రతిపత్తి, ప్రత్యేక భూ హక్కులు, ప్రత్యేక ఉద్యోగ, ఉపాధి హక్కులు ఉన్నాయని ప్రస్తావించారు. ఆనాడు అంబేడ్కర్, నెహ్రూ ఇద్దరు కలిసి మన జాతికి స్వయం ప్రతిపత్తి ఉండాలని 5వ షెడ్యూల్ ఏరియా ఏర్పాటు చేశారని వివరించారు. మన ప్రాంతాలకు 6వ షెడ్యూల్ ప్రకారం.. ఈశాన్య రాష్ట్రాలకు మణిపూర్, అస్సాం, సిక్కిం అలాంటి రాష్ట్రంలో ప్రత్యేక ప్రతిపత్తిని కూడా ఇచ్చారని మంత్రి సీతక్క తెలిపారు. ఇప్పుడు కూడా తమకు ఎవరితో శత్రుత్వం లేదని అన్నారు. ఈ జాతి సోదరులకు కూడా చెబుతున్నా ఏ కులాన్ని మనం ద్వేషించాల్సిన అవసరం లేదని చెప్పారు. ఏ ప్రాంత ప్రజలను వ్యతిరేకించాల్సిన అవసరం లేదని.. కానీ న్యాయంగా రావలసిన హక్కుల కోసం తాము అడుగుతామని అన్నారు. గిరిజనేతరుడైన నాయకుడు అల్లూరి సీతారామరాజు ఈరోజు అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇంకా మన్యం బిడ్డలు పోరాడుతూనే ఉన్నారని చెప్పారు. ఎవరికీ తాము వ్యతిరేకం కాదని, ఎవరిని ఈ జాతి వ్యతిరేకించలేదని, ఎవరు వచ్చినా అక్కున చేర్చుకున్నామని వెల్లడించారు. ఇక్కడ ఉన్నటువంటి ప్రత్యేక అవకాశాలను కచ్చితంగా ఉపయోగించుకునే హక్కు రాజ్యాంగం ఇచ్చిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎప్పుడూ అడవి బిడ్డలు, పేదలు, బడుగు బలహీన వర్గాలంటే ప్రత్యేకమైన అభిమానమని చెప్పారు. దేశంలో ఎక్కడ జరగని కులగణనను చేశారని.. బీసీల కోసం కులగణన చేశారని మంత్రి సీతక్క ప్రస్తావించారు. దళితుల్లో ఉండే సమస్యను కూడా పరిష్కరించామని చెప్పారు. ఆదివాసీల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి స్థాయిలో నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. భూముల సమస్యలు సహా గిరిజనుల సమస్యలను తాము ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని వెల్లడించారు. ఏదైనా సమస్య పరిష్కారం కోసం పేదలు, నిరక్షరాస్యులు వస్తే వారిని అధికారులు నిర్లక్ష్యం చేయకుండా గౌరవంగా చూడాలని సూచించారు. ప్రజల వినతులను స్వీకరించి వారి కష్టాలకు పరిష్కరించాలని ఆదేశించారు. కుమురం భీమ్ పోరాట స్ఫూర్తితో గిరిజన హక్కుల సాధనకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మన భాష, వేషధారణ, సంస్కృతి గిరిజనుల అస్తిత్వం నిలుపుకోవడం మన బాధ్యత అని చెప్పారు. భవిష్యత్తు తరాలకు అందించాల్సిన గొప్ప ఆస్తి మన సంస్కృతి అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## నాగార్జునసాగర్‌లో వరుణ యాగం..

2.45 గంటలకు నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం చేరుకోనున్నారు. అక్కడి నుంచి విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో జరిగే యాగం వద్దకు రేవంత్‌రెడ్డి చేరుకోనున్నారు. యాగం ముగిసిన అనంతరం 4 గంటలకు హైదరాబాద్‌కు ముఖ్యమంత్రి బయలుదేరనున్నారు. 108 మంది రుత్వికులతో, 11 హోమగుండాలతో విజయ్ విహార్‌లో వరుణ యాగం నిర్వహించనున్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చెందిన అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో వరుణయాగం జరిపిస్తారు. కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు కురవాలని సంకల్పించనున్నారు.

## స్వాతంత్ర్య పోరాటానికి ‘క్విట్ ఇండియా’ కొత్త శక్తినిచ్చింది

ఈ ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ స్మరించుకుంటున్నాను. వారి ధైర్యం ప్రతి భారతీయుడికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమే” అని మోదీ తన సందేశంలో తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా క్విట్ ఇండియా ఉద్యమకారులకు నివాళులర్పించారు. ఈ ఉద్యమం దేశప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చిందని, ‘డూ ఆర్ డై’ (చేయండి లేదా చావండి) అనే సంకల్పాన్ని, అద్వితీయమైన ధైర్యాన్ని వారిలో నింపిందని ఆయన గుర్తు చేసుకున్నారు. జాతి ప్రయోజనాలకు ప్రథమ స్థానం ఇస్తూ, స్వదేశీని ప్రోత్సహిస్తూ ఆత్మనిర్భర్, వికసిత భారత్ లక్ష్యాల కోసం పనిచేయడానికి ఈ రోజు స్ఫూర్తినివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సైతం ఉద్యమకారుల ధైర్యాన్ని, త్యాగాలను స్మరించుకున్నారు. ‘డూ ఆర్ డై’ నినాదంతో సమరయోధులు జాతీయ చైతన్యాన్ని రగిలించి స్వాతంత్ర్య పోరాటానికి ఒక నిర్ణయాత్మక దిశను చూపారని ఆయన పేర్కొన్నారు. 1942 ఆగస్టు 8న బొంబాయిలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ‘క్విట్ ఇండియా’ తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత ఈ ఉద్యమం ప్రారంభమైంది. అప్పుడు మహాత్మా గాంధీ ‘డూ ఆర్ డై’ అనే చారిత్రాత్మక పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలన అంతం కావాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం కఠినంగా అణిచివేసినప్పటికీ, దేశవ్యాప్తంగా నిరసనలు, సమ్మెలు వెల్లువెత్తాయి. భారత స్వాతంత్ర్య పోరాట తుది దశలో ఇది ఒక మహోద్యమంగా నిలిచింది.

## పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి కేసీఆర్ పరామర్శ..

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ జిల్లా నల్లబెల్లిలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ ప్రకటించిన రూ.2.25 కోట్ల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులను కేసీఆర్ స్వయంగా సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. నల్లబెల్లిలోని నివాసానికి చేరుకున్న కేసీఆర్, తొలుత సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సుదర్శన్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. సుదర్శన్‌రెడ్డి అత్యంత సాదాసీదా జీవితం గడిపారని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మంచి నేత అని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రకటించిన ఆర్థిక సాయంలో భాగంగా సుదర్శన్‌రెడ్డి ఇద్దరు పిల్లల పేరున చెరో రూ.1 కోటి, ఆయన తల్లి అమృతమ్మ సంరక్షణ కోసం రూ.25 లక్షల చెక్కులను కేసీఆర్ అందించారు. పిల్లల చదువులు, భవిష్యత్తుతో పాటు కుటుంబ సంక్షేమ బాధ్యతలను పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ రాక సందర్భంగా నల్లబెల్లికి బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసం వద్ద జనం కిక్కిరిసిపోవడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి, పరిస్థితిని అదుపులోకి తెచ్చి కేసీఆర్ కాన్వాయ్‌కు దారి కల్పించారు. కేసీఆర్ వెంట పలువురు పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా మారుస్తాం:

లాల్ దర్వాజ సింహవాహిని బోనాల ఉత్సవాల్లో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ‘జీహెచ్ఎంసీ ఎన్నికల వేళ చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని నేను దర్శించుకుంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హేళన చేశారు. నేడు కేటీఆర్‌కు జ్ఞానోదయమైంది. అందుకే భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చారు. బీఆర్ఎస్ పాలనలో లాల్ దర్వాజ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.20 కోట్లు ఇస్తానని కేసీఆర్ మోసం చేశారు. ప్రజలనే కాదు.. దేవుళ్లనూ మోసం చేసిన చరిత్ర కేసీఆర్‌ది. అందుకే ఆ పార్టీని ప్రజలు ఓడించారు. లాల్ దర్వాజ బోనాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5.50 లక్షలు మాత్రమే ఇచ్చింది. లక్ష మంది భక్తులు దర్శించుకునే ఆలయానికి ఆ పైసలు ఏ మూలకు సరిపోతాయి?. రంజాన్‌కు రూ.33 కోట్లు ఇచ్చి, 80 శాతం ఉన్న హిందువుల ఆలయాలకు రూ.20 కోట్లు మాత్రమే ఇస్తారా?. ఒవైసీ బాధపడతారనే సింహవాహిని అమ్మవారి ఆలయ అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదు. పాతబస్తీలో పన్నులు కట్టేది హిందువులే. మా పైసలు మాకు ఇవ్వడానికి ఏం నొప్పి?. నేను ప్రశ్నిస్తే మతతత్వవాది అని ముద్ర వేస్తారా?, పాతబస్తీ బరాబర్ హిందువులదే. హిందూ సమాజాన్ని జాగృతం చేయడమే నాకు ముఖ్యం. నన్ను విమర్శించే నాయకులు ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. హిందువులారా.. అందరం సంఘటితమై కాంగ్రెస్, బీఆర్ఎస్ మెడలు వంచుదాం. జెన్-జీ తరం ఉద్యమ, ఆధ్యాత్మిక స్ఫూర్తిని హిందువులు అర్థం చేసుకోవాలి. జెన్-జీ లారా.. హిందూ సంఘటితం కోసం ఉద్యమించండి. బీజేపీ అధికారంలోకి వస్తే పాతబస్తీలో బోనాల ఉత్సవాలను సకల సౌకర్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం. ఊహించని విధంగా నిధులను ఖర్చు చేస్తాం. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా మారుస్తాం. సనాతన ధర్మం కోసం పాటుపడే యువతరానికి శక్తిని ప్రసాదించాలని సింహవాహిని అమ్మవారిని వేడుకుంటున్నా’ అని పేర్కొన్నారు.

# నిత్యావసర సరకుల ధరలను తగ్గించాలి

**-సిపిఐ నేత దుబాస్ రాములు డిమాండ్**

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 9.

కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశాని ఉద్దేశించి సిపిఐ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్ రాములు కోటగిరి మండల కార్యదర్శి ఏ. విట్టల్ గౌడ్ మాట్లాడుతూ..... రోజు రోజుకు నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని వారు తెలిపారు. నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధాతధంగా( గతంలో ఉన్న విధంగా ) ఉంచాలని



వారు డిమాండ్ చేశారు. ఈ చట్టాన్ని ఎన్ డి ఏ కేంద్ర ప్రభుత్వం సవరణలు తీసుకువచ్చి వీబి రాంజీ పేరుతో జూలై 1వ తేదీ నుండి అమల్లోకి తీసుకువచ్చారని వారు తెలిపారు. గతంలో ఉపాధి హామీ పథకానికి కేంద్ర వాటా 90 శాతం. రాష్ట్రం వాటా 10 శాతం నిధులతో ఇప్పటివరకు ఈ పథకం కొనసాగిందని ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం చట్ట సవరణ వలన రాష్ట్ర ప్రభుత్వాలు 40% నిధులు కేటాయిస్తేనే కేంద్రం 60 శాతం నిధులు కేటాయిస్తామని చట్ట సవరణ చేశారన్నారు. రానున్న రోజుల్లో ఉపాధి కూలీలకు ఉపాధి దొరికే పరిస్థితి లేదని వారు విమర్శించారు. ఈ పథకాన్ని యధాతధంగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో నల్ల గంగాధర్, కొట్టే ప్రసాద్, నీలి శంకర్, దుద్య నాయక్, లక్ష్మణ్, రాము, రంజాన్ పఠాన్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

## వంజరి సంఘం ఆధ్వర్యంలో అంగారంగా వైభవంగా బోనాల పండుగ శోభయాత్ర

జగిత్యాల టౌన్, ఆగస్టు 9 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని వంజరి సంఘం ఆధ్వర్యంలో 48వ వార్డు కౌన్సిలర్ కొండ అరుణలక్ష్మణ్ దంపతుల సమక్షంలో అచ్చుబండ పోచమ్మ తల్లికి బోనాల పండుగ శోభయాత్ర అంగారంగా వైభవంగా కొనసాగింది. మహిళల కోళాటాల నృత్యాలు పోతరాజుల ఈరగోళల మోతలు డప్పుల చప్పుల్లతో మార్మోగింది. అనంతరం అమ్మవారికి పసుపు



కుంకుమలు కోబ్బరికాయలు బోనాల నైవేద్యం



సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# నంగునూరులో ఘనంగా ఆషాఢ బోనాలు

నంగునూరు, ఆగస్టు 9(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో ఆషాఢ బోనాల వేడుకలను ఆదివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సమాజానికి చెందిన మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మ వారికి సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించారు. బోనాల వేడుకతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభనుసంతరించుకున్నాయి. మహిళలు భక్తిగీతాలు, బోనాల పాటలతో ఆకట్టుకున్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ఈ సందర్భంగా పద్మశాలి సమాజం అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్



మాట్లాడుతూ.. ఆషాఢ మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించడం పద్మశాలి సమాజంలో ఆనవాయితీగా వస్తోందన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో ఆషాఢ బోనాల వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పద్మశాలి సమాజ సభ్యులంతా ఐక్యంగా ఉంటూ ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన సూచించారు. బోనాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజం నాయకులు దాసరి రామలింగం, రచ్చ సిద్దు, అరగొండ శశికుమార్, పోతన వినోద్, దాసరి శ్రీనివాస్, దాసరి రవి, వేముల రాజమౌళి, దాసరి నర్సింలు, కారంపూరి మధు, నాగుల గోపి, గాజర్ల శ్రీనివాస్, ధార్న హరిప్రసాద్, కారంపూరి మల్లేశం, దీకొండ భాను, సభ్యులు, మహిళలు, యువతతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# బోనాల వేడుకల్లో కూన శ్రీనివాస్‌గౌడ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 9:

ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్‌గౌడ్ పలు అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీల ఆహ్వానం మేరకు గాజులరామారం, మహదేవపురం, రోడా మేస్త్రీనగర్, షాపూర్‌నగర్ డివిజన్ల పరిధిలోని పలు ఆలయాలకు వెళ్లి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకు న్నారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయబద్ధంగా నిర్వహించు కోవాలని కోరారు. పండుగ వేడుకలను సంప్ర దాయబద్ధంగా నిర్వహి స్తున్న ఆలయ కమిటీ సభ్యులను ఆయన అభినం దించారు.



అనంతరం ఆయా ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీనివాస్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డిని శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశా రు. ఈ కార్యక్రమంలో రోడా మేస్త్రీనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమస్తా మధుసూదన్, బాలకృష్ణ, రఘురెడ్డి, బలరాం, పత్తి శ్రీనివాస్, దుర్గేష్, తౌఫిక్, సాయి, నరేందర్, కృష్ణ, గోపాలకృష్ణ, బుజ్జి, విజయ్, పవన్‌గుప్తా తదితర కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మల్లూరు లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో భక్తుల సందడి

మంగపేట,ఆగస్టు09(తెలంగాణ పత్రిక)

మంగపేట మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవాలయానికి ఆదివారం రోజున భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకు న్నారు. వారాంతం కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున యాత్రికులు తరలివచ్చారు. ఆదివారం స్వామివా రికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. మానవ శరీర ఆకృతిని పోలి ఉండే, తాకితే మెత్తగా ఉండే స్వయంభూ లక్ష్మీనృ సింహస్వామి మూలవిరాట్‌ను దర్శించుకుని పునీతు లయ్యారు. స్వామివారి నాభి నుంచి వెలువడే పవిత్ర జలాలను, గంధం ప్రసాదాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. ఆలయ సమీపంలోని దట్టమైన



అడవిలో ఉన్న చింతామణి జలపా తంలో భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు. ఇక్కడి జలధారకు రోగాలను నయం చేసే దివ్య ఔషధ గుణాలున్నాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. స్వామివారి దర్శనం అనంతరం భక్తులు కుటుంబ సభ్యు లు, బంధువులతో కలిసి ఆలయ పరి సర ప్రాంతాల్లో, ప్రకృతి వాతావర ణంలో వనభోజనాలు చేస్తూ సంతోష ంగా రోజంతా గడిపి స్వస్థలాలకు పయనమ య్యారు. భక్తుల రద్దడిని దృష్టిలో ఉంచుకుని ఆలయ అర్చకు లు మరియు సిబ్బంది ఎలాంటి అసౌ కర్యం కలగకు ండా తగిన ఏర్పాట్లు చేశారు.

## నిరుపేద కుటుంబానికి హరీశ్ రావు చేయూత



నంగునూరు, ఆగస్టు 9(తెలంగాణ పత్రిక):

నిరుపేద వ్యక్తి మృతితో విషాదంలో ఉన్న కుటుంబానికి మాజీ మంత్రి, తన్నీరు హరీశ్‌రావు ఆర్థిక చేయూత అందించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లికి చెందిన పిడిశెట్టి రాములు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగి పోయారు. విషయం స్థానిక నాయకుల ద్వారా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు దృష్టికి వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న హరీశ్‌రావు రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తాన్ని స్థానిక నాయకులు రాములు కుటుంబ సభ్యులకు అందజేసి, కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న హరీశ్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. రాములు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతరాజు రేణుక--రమేశ్, ఉపసర్పంచ్ నాగారపు అఖిల-కృష్ణ, వార్డు సభ్యులు ఖాతా బాబు, పశులాది నరసింహులు, టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు జగ్గని బాబు, పిడిశెట్టి సదు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నాగ ఎల్లమ్మ పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 9:

లెనిన్‌నగర్: బోనాల పండుగ సందర్భంగా లెనిన్‌నగర్ రోడ్డులోని నాగ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని పలువురు బీజేపీ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓబీసీ మోర్చా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు శేఖర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, గజులరామారం డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్, బీజేపీ యువ నాయకుడు ఆర్థిక్ యాదవ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, మల్లేష్, ఎల్లేష్ తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## బోనాల వేడుకల్లో పాల్గొన్న పున్నారెడ్డి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 9:

ఆషాఢ మాసం బోనాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం, మహదేవపురం, రోడా మేస్త్రీనగర్ డివిజన్లలోని వివిధ అమ్మవారి ఆలయాలను మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకుడు సొంటిరెడ్డి పున్నారెడ్డి సందర్శించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆయా ఆలయాలకు వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మరలింగ, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాసరెడ్డి, భరత్, అన్వర్, జలీల్ తదితరులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో సీపీఐ నేతల ప్రత్యేక పూజలు



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 9:**

బోనాల పండుగ సందర్భంగా జగద్గిరిగుట్ట, రోడా మేస్త్రీనగర్ డివిజన్లలోని పలు అమ్మవారి ఆలయాలను సీపీఐ నాయకులు ఆదివారం సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏసురత్నం, సహాయ కార్యదర్శి హరినాథ్‌రావు, రాములు, మండల అధ్యక్షుడు కోశాధికారి, సదానంద, కృష్ణ, నరసయ్య, శేఖర్, సాయిలు, భాస్కర్, సురేష్, శ్రీనివాస్‌చారి తదితరులు పాల్గొన్నారు. ఆయా బస్తీల కమిటీ నాయకులు సీపీఐ నేతలను శాలువాలతో సత్కరించారు.

## బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 9:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్ ఆకాంక్షించారు. బోనాల పండుగ సందర్భంగా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వివిధ ఆలయ కమిటీల ఆహ్వానం మేరకు నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతినగర్, సాయినగర్, రాజీవ్ గృహకల్ప, బాచుపల్లి ప్రాంతాల్లోని పలు అమ్మవారి ఆలయాలను చిట్ల దివాకర్ సందర్శించారు. ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో పాటు భక్తులతో మాట్లాడి బోనాల పండుగ ఏర్పాట్లను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ పండుగను నిర్వహించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలంతా ఐకమత్యంతో, సుఖశాంతులతో, సౌభాగ్యంతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. బోనాల వేడుకల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో చిట్ల సుగుణాకర్, ధార్కోల్ శ్రీనివాసరావు, అందేకర్ వేణు, ప్రతాప్, ధర్మేందర్, మధుకర్‌రెడ్డి, శ్రీకాంత్ పటేల్, శ్రీకాంత్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి సింగిల్ విండో చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి నియామకం



**కామారెడ్డి, ఆగస్టు 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చేర్మేన్ గా గూడెం శ్రీనివాస్ రెడ్డి నీ నియామకం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నియామక పత్రాన్ని శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు.

## ప్లాస్టిక్ నివారణకు ప్రజలందరూ సహకరించాలి: సర్పంచ్ ఎం.రాజు

**ఇల్లంతకుంట ఆగస్టు 9 తెలంగాణ పత్రిక**

సుప్రీంకోర్టు 2026 నిబంధనల ప్రకారం ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్య తనిస్తూ ఆగస్టు 15వ తేదీ నుంచి ఇల్లంతకుంట గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించేందుకు చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ ఎం.రాజు తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే అనర్థాలను అరికట్టి, పరిశుభ్రమైన వాతావరణాన్ని గ్రామ ప్రజలకు అందించడమే లక్ష్యంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎం.రాజు మాట్లాడుతూ గ్రామ ప్రజల ందరూ బాధ్యతగా వ్యవహరించి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, గ్రామ పరిశుభ్రతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి పరిసరాలు, డ్రైనేజీలలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను వేస్తే రూ.2,500 జరిమానా, వర్తక, వ్యాపార సముదాయాల ముందు చెత్త వేస్తే రూ.5,000 జరిమానా విధించనున్నట్లు తెలిపారు.



అదేవిధంగా ఫంక్షన్ హాళ్లు, హోటళ్లలో ప్లాస్టిక్ వస్తువులను వినియోగిస్తే రూ.25,000 జరిమానా విధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు సైతం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నివారించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. గ్రామ ప్రజలందరూ కూడా కూరగాయలు, మాంసం కొనుగోలు కోసం వెళ్లినప్పుడు టిఫిన్ డబ్బాలు వాడాలని సూచించారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ స్పూన్లు, ఫోర్కులు, స్ట్రాలు, కప్పులు, ప్లేట్లు, థర్మోకోల్ అలంకరణ వస్తువులు, ప్లాస్టిక్ జెండాలు తదితర ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నివారించాలని సూచించారు.

**నాలుగు రకాల డస్ట్‌బిన్ల పంపిణీ**

గ్రామంలో చెత్తను తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్త, ప్రత్యేక చెత్తగా వేరు చేసేందుకు ప్రతి కుటుంబానికి నాలుగు రకాల డస్ట్‌బిన్లు అందించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. ప్రతి కుటుంబం చెత్తను వేర్వేరుగా సేకరించి, గ్రామపంచాయతీ చెత్త బండి వచ్చినప్పుడు ఆయా డస్ట్‌బిన్లలోని చెత్తను అందించాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, ప్రతి కుటుంబం విధిగా తమ ఇంటి ముందుకు వచ్చే గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లో మాత్రమే వేయాలని కోరారు. ప్రజల సహకారంతో ఇల్లంతకుంటను పరిశుభ్రమైన, ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.

## పరకాల సీఎం సభను విజయవంతం చేయాలి

**-బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**ఆత్మకూరు, ఆగస్టు 09 (తెలంగాణ పత్రిక):**

పరకాల పట్టణ కేంద్రంలో ఈ నెల 16వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభను అత్యంత ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యతగా భావించి క్షేత్రస్థాయిలో పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని జి.ఎస్.ఆర్. గార్డెన్స్‌లో ఆదివారం ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, బీఎల్ ఏలు, సర్పంచులు, గ్రామ పార్టీ నూతన, పాత అధ్యక్షులు, కాంటెస్టెంట్ సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, సీనియర్ నాయకులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేస్తేనే సభను ఆశించిన స్థాయిలో విజయవంతం చేయగలమని అన్నారు. ప్రతి గ్రామంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ పరిధిలోని ప్రతి బూత్‌పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలను సభకు తరలించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. కమిట్‌మెంట్‌తో కూడిన బలమైన ఆర్గనైజేషన్ కాంగ్రెస్ పార్టీకి ఉందని, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే పరకాలలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభ చారిత్రాత్మక విజయాన్ని సాధిస్తుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను



ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ఫలితాలను ప్రజలకు వివరించి, ముఖ్యమంత్రి సభకు ప్రజలను భాగస్వాములను చేసేలా ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వివిధ స్థాయిల పార్టీ బాధ్యులు పాల్గొన్నారు.

## గిరిజన హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

**-గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి: వక్తలు**

**చుంచుపల్లి, ఆగస్టు 9: (తెలంగాణ పత్రిక)**

చుంచుపల్లి మండల కేంద్రంలోని చుంచుపల్లి తండాలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 32వ ప్రపంచ గిరిజన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. లంబాడి సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు భూక్య మంగీలాల్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గిరిజన హక్కుల సాధన కోసం భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ గిరిజనులే ఈ దేశానికి మూలవాసులని అన్నారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బంజారా, ఆదివాసీ కమ్యూనిటీ భవనాల కోసం నిధుల మంజూరు, స్థల సేకరణ పూర్తయిందని, త్వరలోనే భవనాలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజన తెగల సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతో చారిత్రక ప్రత్యేకత ఉందన్నారు. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది



రమేష్ నాయక్ బాణోత్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనులు ఇప్పటికీ అభివృద్ధి ఫలాలకు దూరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక తండాలు, గూడేల్లో విద్య, వైద్యం, రహదారులు, రవాణా, తాగునీటి సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందక గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల ప్రయోజనాలకు కీలకమైన జీవో నంబర్ 3ను సుప్రీంకోర్టు కొట్టివేయడంతో స్థానిక గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు తగ్గిపోయాయని తెలిపారు. షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టాన్ని తీసుకువచ్చి ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలను 100 శాతం స్థానిక గిరిజనులతోనే భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అదేవిధంగా 1/70 చట్టం, పెసా చట్టాలను పకడ్బందీగా అమలు చేసి గిరిజనుల హక్కులను పరిరక్షించాలని, గోర్ బోలీ భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చి అధికారిక భాషగా గుర్తించాలని కోరారు. తెలంగాణ



ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ నియామకాల్లో ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై ప్రభుత్వాలు స్పందించకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సర్పంచ్ వీరన్న నాయక్, కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూక్య జనార్ధన్ నాయక్, మాజీ సర్పంచులు కున్‌సోతు రాంచందర్ నాయక్, బానోత్ గోవిందు, మలోత్ రాజా, విద్యానగర్ వైస్ సర్పంచ్ వాసిరెడ్డి మురళి, కున్‌సోతు ప్రసాద్, భూక్య సునీల్ నాయక్, భూక్య బాబు నాయక్, రవి, భూక్య హెమ్లా నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గూగులోతు మోహన్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు గూగులోతు రాందాస్ నాయక్, బానోత్ నరేష్ నాయక్, రాజు నాయక్, లక్ష్మీ, కౌసల్య, పూర్ణ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## బి ఎల్ టి యులో చేరిన కమ్మరి సదానందు

**కామారెడ్డి ,ఆగస్టు 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రం లో కామారెడ్డి జిల్లా పరిదీపేట్ గ్రామానికి చెందిన కార్మిక ఉద్యమ నాయకుడు కమ్మరి సదానందు గత దశాబ్ద కాలంగా బీడీ కార్మిక ఉద్యమంలో సుదీర్ఘ కాలం పాటు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన కమ్మరి సదానంద కు బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ది రాములు కండువా కప్పి అతని మాతృ సంస్థ ఆహ్వానించింది.

# సిరిసిల్ల నియోజకవర్గంలో ఘనంగా యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 09, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చుక్క రాజశేఖర్ మాట్లాడుతూ.. యువత సమాజ మార్పునకు, దేశ పురోగతికి వెన్నెముక లాంటిదని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా యువజన కాంగ్రెస్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని



తెలిపారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం గళమెత్తుతామని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. యువతను చైతన్యవంతం చేసి, ప్రజాస్వామ్య పరిరక్షణలో వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు యువజన కాంగ్రెస్ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు పోగుల దేవరాజు రెడ్డి, సీనియర్ నాయకులు గుడిసె ప్రభాకర్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల తిరుపతి, యువజన కాంగ్రెస్ నాయకులు సోహెల్, సలేంద్రి రజనీకాంత్, సాయి, వెంకట సాయి, అభిరామ్, మహేష్, రాజు, సతీష్, అరుణ్, సైబజ్, సాహిల్ తదితరులతో పాటు మున్సిపల్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం గోపా ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు సన్మానం

తెలంగాణ పత్రిక, దమ్మపేట, ఆగష్టు 09

ఇటీవల పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన గౌడ కుల ప్రజా ప్రతినిధులకు ఆదివారం ఖమ్మం ఐ.ఎం.ఎ హాల్ నందు స్వర్గీయ వంగా సుబ్బారావు గౌడ్ వేదిక పై ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులకు, గోపా సభ్యులకు ఖమ్మం గోపా కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, రాష్ట్ర గోపా అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ప్రతీ కులాన్ని గౌరవించి ప్రతీ ఒక్కరికీ మనకు అవకాశం ఉన్నంత వరకు సహాయపడి మనము అందరిచేత మన్ననలు పొందాలని, హైదరాబాద్ మాదిరి ఖమ్మం లో కూడా గౌడ హాస్టల్, ఉచిత కోచింగ్ సెంటర్ పెట్టి ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు ఉన్నత ఉద్యోగాలు సాధించి వారి అభివృద్ధికి సహాయ పడాలని అందులో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి



విక్రమార్క గౌడ హాస్టల్ భవన నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు నిధులు కేటాయించారు అని రవాణా శాఖ మరియు బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కృషి మరువలేనిది అని, దేశంలో ఎక్కడ లేనివిధంగా మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వంగా సుబ్బారావు దూర దృష్టి తో ఏర్పరిచిన గౌడ సంఘం తదుపరి గోపాగా అవతరించి సమాజానికి సామాజిక చైతన్యం, విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి, సన్మానాలు, సహకారం తదితర సేవలందిస్తోంది అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వేల సభ్యత్వాలు కల్గిన గోపా భవిష్యత్తులో మరిన్ని సేవలు అందిస్తూ మనము ప్రతీ ఒక్కరికి ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. గోపా అభివృద్ధికి తోడ్పాటు అందించిన ప్రతీ ఒక్కరిని



కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం గోపా అధ్యక్షులు డాక్టర్. బొల్లికొండ శ్రీనివాసరావు, గండు యాదగిరి, బలగాని శ్రీనివాసరావు, రాష్ట్ర గోపా కమిటీ బాధ్యులు గుడిద శ్రీనివాసరావు, కత్తి నెహ్రూ, ఖమ్మం గౌడ సంఘ నాయకులు అమరగాని వెంకన్న, చింతలపాటి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు చక్రవర్తి, వేంసూరు గౌడ సంఘ అధ్యక్షులు నాయుడు వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ గోపా అధ్యక్షులు కట్టా శివాజీ, గోపా సభ్యులు నాయుడు రాధాకృష్ణ, సతీష్, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, కందిమళ్ళ నాగప్రసాద్, శ్రీను, చీపు జగదీష్, వంగా వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల ప్రజలకు కేటీఆర్ కనబడటం లేదు.. రాజీనామా చేయాలి



-కేటీఆర్‌ను ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 09, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదంటూ మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌పై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేశారు. సిరిసిల్ల ప్రజలకు కేటీఆర్ క్షమాపణ చెప్పి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనూ సిరిసిల్ల ప్రజల సమస్యలను పట్టించుకోలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో కేటీఆర్ విఫలమవుతున్నారని ఆరోపించారు. ప్రజా సమ స్యలు, అభివృద్ధి పనులపై అధికారులతో ఎప్పుడైనా సమీక్ష సమావేశాలు నిర్వహి ంచారా అని ప్రశ్నించారు. సిరిసిల్ల ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో వారానికి రెండు రోజులు నియోజకవర్గంలో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారని, అయితే ప్రస్తుతం ఆరు నెలలకు రెండు రోజులు కూడా సిరిసిల్లలో ఉండటం లేదని విమర్శించారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యే పదవికి న్యాయం చేయలేనప్పుడు ఆ పదవిలో కొనసాగడం ఎందుకని పశ్నించారు. సిరిసిల్లలోని 39 మున్సిపల్ వార్డుల్లో ఎన్నికల సమయంలో పర్యటించి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరిన కేటీఆర్.. ఎన్నికల అనంతరం ఆయా వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారా అని సూర దేవరాజు ప్రశ్నించారు. పట్టణంలోని డ్రైనేజీలు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు, ఉపాధి తదితర సమస్యలను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఎమ్మెల్యేగా కేటీఆర్‌పై ఉందన్నారు. అలాగే నేత కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పద్మశాలి, నేత కార్మికు లకు బతుకమ్మ చీరల బకాయిలు పెండింగ్‌లో ఉంచారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ బకాయిలను చెల్లించి నేత కార్మికులను ఆదుకున్నామని తెలిపారు. ఇటీవల నేత కార్మికుడు వెంకటేష్‌కు సంబంధించిన ఘటనపై




పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నామని సూర దేవరాజు తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా కేవలం హైదరాబాద్ రాజకీయాలకే పరిమితమయ్యారని కేటీఆర్‌పై విమర్శలు చేశారు. సిరిసిల్ల ప్రజలు నమ్మి గెలిపించిన ఎమ్మెల్యే పదవికి న్యాయం చేయలేని పరిస్థితిలో ఉంటే వెంటనే రాజీనామా చేయాలని ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ రియాజ్, కౌన్సిలర్లు కూరపాటి శ్రీశైలం, లింగంపల్లి గంగరాజు, బొద్దుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ కిరణ్, దుబ్బాల వెంకటేశం, స్వర్గం రాజు, కోడం అరుణ, బైరి ప్రభాకర్, వంతడుపుల రాము, కంసాల మల్లేశం, దేవదాసు, గద మైసయ్య, పిట్టల శ్రీకాంత్, నక్క నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వాలు : ఎంసిపిఐ(యు)

-పొలిటికల్ సభ్యులు ఉపేందర్ రెడ్డి

కామారెడ్డి, ఆగస్టు 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఎం సి పి ఐ పొలిటికల్ సభ్యులు వల్ల ఉపేందర్ రెడ్డి అన్నారు. దీర్ఘకాలిక ఇంటి పట్టాల సమస్య, ఇంటి నెంబర్ల సమస్య, ఇళ్ల స్థలాల సమస్య, మౌలిక వసతుల కొరత వంటి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ప్రజలను నిలదీసే ఉద్యమాలు లేకనే సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. దేశ సమైక్యతకు, సమగ్రతకు విఘాతంగా బిజెపి పాలన ఉందని ఆరోపించారు. దేశంలో ప్రజల సొమ్మును ఆదాని, అంబానీలకు కూడబెట్టడమే బిజెపి పాలన




అని, లక్షల కోట్ల అప్పులు పెట్టి పేదరికాన్ని పెంచుతున్నారని అన్నారు. మతోన్మాద, మనువాద విధానాలతో ప్రజల ఆలోచనను మారుస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఎంసిపిఐ(యు) తగిన కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యులు అంతం పల్లి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు సుజాత రఘుపతి లింగం భాగ్య ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో విషాదం

-చదువుపై విరక్తితో విద్యార్థి బల మరణం

కామారెడ్డి, ఆగస్టు 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

ఎంత చదివినా బుర్రకెక్కడం లేదని చదువులో వెనుకంజలో ఉంటుండడంతో మనస్తాపం చెందిన ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లాపాల్వంచ మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాల్వంచ మండలం వాడి గ్రామానికి చెందిన దొరబోయిన జశ్వంత్ (15) గ్రామంలో 9వ తరగతి చదువుతున్నాడు. అయితే ఎంత చదివినా అతనికి చదువు అబ్బడం లేదని ఎప్పుడూ బాధపడుతూ ఉండేవాడు. ఈ విషయంలో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో లోపలి గదిలో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# బోనాల పండుగ సందర్భంగా ఆగస్టు 10న ప్రజావాణి రద్దు

-జిల్లా కలెక్టర్ అంకిత్




భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 9

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లోని ఐడీఓసీ కార్యాలయంలో సోమవారం, ఆగస్టు 10న నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని బోనాల పండుగ సెలవు సందర్భంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు ఉన్నందున జిల్లా అధికారులు అందుబాటులో ఉండరని, ఈ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు . ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించేందుకు ఆగస్టు 10న ఐడీఓసీ కార్యాలయానికి రావద్దని ఆయన సూచించారు.

# వరి నాట్లు వేసినదేవాయిపల్లి విద్యార్థులు



కామారెడ్డి ,ఆగస్టు 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

విద్యార్థులంటే కేవలం పుస్తకాల పురుగులు మాత్రమే కాదు అనుభవపూర్వకంగా నేర్చుకునే అన్వేషకులు అని నిరూపించారు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని దేవాయిపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు. చదువుతో పాటు సమాజం, తల్లిదండ్రులు చేసే వ్యవసాయంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో ప్రత్యక్షంగా వరి నాట్లు వేయించే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించింది.

**పుస్తక పాఠాల కంటేప్రాక్టికల్స్‌కే మొగ్గు**

వరి నాట్లు ఎలా వేస్తారో తరగతి గదిలో బోర్డుపై బొమ్మలు వేసి చెప్పడం కంటే, లేదా పుస్తకాల్లో చదివి వినిపించడం కంటే నేరుగా పొలంలోకి తీసుకెళ్తే పిల్లలకు సులభంగా అర్థమవుతుందని ఉపాధ్యాయులు భావించారు. ఇందులో భాగంగా గ్రామంలోని ఒక రైతు పొలానికి విద్యార్థులను తీసుకెళ్లి, ఉపాధ్యాయులు, రైతుల పర్యవేక్షణలో ప్రత్యక్ష అనుభవాన్ని అందించారు.

**సంతోషంగా బురద పొలంలోకి**

ఉత్సాహంగా పొలంలోకి దిగిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, రైతులు నాట్లు వేసే విధానాన్ని పరిశీలిస్తూ తాము కూడా నాట్లు వేశారు. బురద పొలంలో ఆడుతూ పాడుతూ, వరి పైరును నాటుతూ విద్యార్థులు చూపిన ఉత్సాహం స్థానికులను, గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకుంది.

# దోమకొండలో వైభవంగా దుర్గమ్మకు బోనాల సమర్పణ

కామారెడ్డి ,ఆగస్టు 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని బిబిపేట రోడ్ లో గల దుర్గమ్మ దేవాలయానికి భక్తులు వైభవంగా ఆదివారం బోనాలను సమర్పించారు. ప్రతి ఏటా జరిగే బోనాల పండుగ ఈసారి సైతం ఘనంగా జరుపుకున్నారు ఈ బోనాల ఉత్సవాలలో స్థానిక గ్రామ పెద్దలు అన్ని కులాల పెద్ద మనుషులు మహిళలు పెద్ద ఎత్తున అలంకరించిన బోనాలను డప్పు వాయిద్యాల మధ్య అమ్మవారికి ఊరేగింపుగా వచ్చి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి తీగల తిరుమల గౌడ్ మాజీ ఎంపీటీసీ నల్లప్ప శ్రీనివాస్ పేర్క సంఘం ప్రతినిధులు మర్రి శేఖర్ ఆశించేది పోచయ్య రామచంద్ర లతోపాటు ఆయా కులాల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చుక్కాపూర్సర్పంచ్‌తో వార్డు సభ్యులు కాంగ్రెస్ లో చేరిక



కామారెడ్డి ,ఆగస్టు 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లామాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరింది. గ్రామ సర్పంచ్ ఆంజనేయులు తో పాటు 10 మంది వార్డు సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. వార్డు సభ్యులు స్వామి, భవిత, దశరథం, సులోచన, పోషయ్య, భవాని, మహేష్, లక్ష్మి, లక్ష్మి గణేష్, బాబు తదితరులకు శ్రీ షబ్బీర్ అలీ గారు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ చేరికతో చుక్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమైందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నౌసిలాల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్, ఆనంద్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు,వృద్ధులకు పింఛన్లు ఇవ్వాలి

-బీజేపీ యువ నాయకులు తాటివార్ రమేష్

ముధోల్: 09ఆగస్టు(తెలంగాణ పత్రిక)



బీడీ కార్మికులకు వృద్ధులకు పింఛన్లను మంజూరు చేయాలని ముధోల్ మండల బీజేపీ యువ నాయకులు తాటివార్ రమేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుండి అర్హులైన వారందరికీ పింఛన్లు ఇస్తామని చెప్పి బీడీ కార్మికులకు, వృద్ధులకు మొండిచేయి చూపించడం ఏమిటని ప్రశ్నించారు.ఎన్నో ఏళ్లుగా బీడీలను చూడుతు కుటుంబాలను పోషించు కుంటున్న కార్మికులు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులతో శతమతమవుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీడీ కార్మికులకు పింఛన్లు ఇస్తామని హామీని ఇచ్చిందని ప్రస్తుతం అర్హులైన వారికి పింఛన్ మంజూరు చేయకపోవడం బాధాకరమైన విషయమని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి అర్హులైన వృద్ధులకు, బీడీ కార్మికులకు పింఛన్లను మంజూరు చేయాలని లేనియెడల ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకోవచ్చి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ప్రజల సమస్యలను పట్టించుకోని ప్రజావాణి

కామారెడ్డి ,ఆగస్టు 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమ కొండ మండల కేంద్రంలోని అంగడి బజార్లో గల జంగం చంద్రమౌళి ఇంటి పక్కన ఒక ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వారు ఇంటి పక్కన చెట్లు నాటడంతో చెట్ల వేర్లు కొమ్మలు తమ ఇంటిపైకి వస్తున్నాయని తద్వారా కోతులు ఇంటిలోకి ప్రవేశించి పోతుల భయంతో తాము అటు ఇటు వెళుతూ గాయాల పాలవుతున్నామని అట్టి చెట్లను తొలగించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరికి వినతి పత్రం అందించిన పట్టించుకోవడంలేదని అదేవిధంగా తహసిల్దార్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకున్నాం పాపాన పోలేరని దోమకొండ మండల శివ సాయి వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు చంద్రమౌళి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఇటీవలే ఒక సమావేశంలో మండల కేంద్రంలో ప్రజావాణి తప్పకుండా నిర్వహించాలని ప్రజల సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కారం చేయాలని ఆదేశాలు జారీ చేసిన అధికారులు కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోక ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే తమకు ఇబ్బంది కలిగిస్తున్న చెట్లను తొలగించాలని ఆయన కోరారు.

# శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 09, తెలంగాణ పత్రిక







సిరిసిల్ల పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించి ఆకట్టుకున్నారు. విద్యార్థుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పల్లె రాజు రెడ్డి మాట్లాడుతూ.. బోనాలు కేవలం పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల భక్తి, సంప్రదాయం, ఐక్యత, కృతజ్ఞతలకు ప్రతీక అని అన్నారు. ఆధునిక విద్యతో పాటు విద్యార్థులు తమ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. 'మన సంస్కృతే మన గుర్తింపు' అని ఆయన అన్నారు. నేటి తరం విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూనే తమ మూలాలను, సంప్రదాయాలను గౌరవించాలని సూచించారు. పండుగలను ఆనందంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవడంతో పాటు పరిశుభ్రత, ఐక్యత, పరస్పర గౌరవం వంటి విలువలను పాటించాలని విద్యార్థులకు సూచించారు.బోనాల వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందిని ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను ఆయన అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు.

# 12 న కామారెడ్డి లో గీతన్న చైతన్య యాత్ర సభను జయప్రదం చేయండి

కామారెడ్డి, ఆగస్టు 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకోండ మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో గీతన్న చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది కల్లు గీత వృత్తి రక్షణకై చట్టం చేయాలని కల్లుగీత కార్మికులు వృత్తి రక్షణకై కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ. ఆగస్టు 2 నుంచి 18 వరకు నిర్వహించే కల్లుగీత కార్మికుల చైతన్య బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఆగస్టు 12 న మాచారెడ్డి మండలం లోకి ఉదయం 10 గంటలకు చైతన్య యాత్ర చేరుకుంటుందని కామారెడ్డి పట్టణం లో రేణుకా పంక్షన్ హాల్ లో 12 గంటలకు జరిగే గీతన్న సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . .గీతా కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయడం వల్ల అనేక విజయాలు సాధించామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గీతా కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న గౌడ కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలని, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా గీతా కార్మికుల సమస్యలను ప్రజలకు తెలియజేయడమే ఈ చైతన్య యాత్ర లక్ష్యమని పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా నుంచే ఈ యాత్ర ప్రారంభం అయ్యి ఆగస్టు 12 న కామారెడ్డి జిల్లా కు ఉదయం 10 గంటలకు మాచారెడ్డి కి బస్సు యాత్ర వస్తుందని అక్కడినుంచి బైక్ ర్యాలీ వచ్చి కామారెడ్డిట లో రేణుకా పంక్షన్ హాల్ సభ ఉంటుందని సభ అనంతరం బిక్కనూర్ మధ్యాహ్నం 3 గంటలకు ఉంటుంది ఈ సభను గౌడ సంఘ సభ్యులంతా ఐక్యంగా పాల్గొని బస్సు యాత్రను సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సుదర్శన్ గౌడ్, వెంకట్ గౌడ్, చంద్ర గౌడ్ రాజా నర్సగౌడ్ రవి గౌడ్ నరేష్ గౌడ్ ముత్యం గౌడ్ యాదాగౌడ్ సత్యనారాయణ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అలుగునూర్ 8వ డివిజన్ ఆంజనేయ పురుషుల పొదుపు సహకార సంఘం
# స్వర్గస్తులైన శ్రీ కాల్వ ఇంద్రసేన భార్య కాలువ రాధికకు బీమా డబ్బులు అందజేత

కరీంనగర్ ఆగస్టు 9 (జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక)



కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ అల్గునూరులో శ్రీ ఆంజనేయ పురుషుల పొదుపు సహకార సంఘం అలుగునూరు యొక్క సంఘ సభ్యులు కాలువ ఇంద్రసేన గార్లు ఇటీవల కాలంలో స్వర్గస్తులైనారు వారికి భీమా డబ్బులు రావడం జరిగింది. కాలువ ఇంద్రసేన గారి నామిని శ్రీమతి కాల్వ రాధిక గారికి నియమిత పొదుపులు 16,600, బోనస్ 7923, వడ్డీ 425, అభయ నిధి విపత్తు సహాయం 10000, సామూహిక నిధి బీమా క్లైమ్ ఒకటి 35 వేల రూపాయలు సామూహిక నిధి బీమా క్లైమ్ రెండవది 35000 చనిపోయిన రోజున మరణ సహాయం 5000 రూపాయలు. మొత్తము కలిపి 109948 రూపాయలు రావడం జరిగినది వారి నామిని అయినా కాలువ రాధిక భార్య కు సమితి ఉపాధ్యక్షులు ఏలాల సదానందం గారు, సంఘం అధ్యక్షులు జాప దేవేందర్ రెడ్డి గారు, ఉపాధ్యక్షులు ఆగునూరు నరేష్ కుమార్ గారు, పాలకవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్, చల్ల శ్రీనివాస్, గంజి సంజీవ్, చందం మల్లేశం, గుడిపాటి లక్ష్మారెడ్డి, చిందం చంద్రయ్య, తమన వేణి ఓదెలు, చౌదరి పరుశరాములు, చిల్ల పరిచయ, గోపు తిరుపతిరెడ్డి గార్లు మరియు సంఘం అకౌంటెంట్ అనుమాండ్ల ప్రవీణ్ గార్ల సమక్షంలో నామినీకి బీమా డబ్బులు అందజేసియున్నారు

# కోటగిరిలో వైభవంగా మరియమ్మ పండగ



-ఆలయ కమిటీ ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 9.

కోటగిరి మండల కేంద్రంలోని ఎస్సీ (సంఘమిత్ర) కాలనీలో అంగరంగ వైభవంగా మరియమ్మ పండగను భక్తిశ్రద్ధలతో మహిళలు కాలనీవాసులు ఆలయంలోని ప్రత్యేక పూజలు చేసి మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా తెల్ల రవికుమార్ మాట్లాడుతూ.... దేవుడు కల్పించిన దైవ కార్యక్రమాలను చేయడం పునర్జన్మ సకృతంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. మరియమ్మ ఆలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు ఈ పండగ చేయుటకు నాకు పూర్తి బాధ్యతలను అప్పజెప్పి పండగ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేయుట కు అవకాశం కల్పించిన ఆలయ కమిటీ సభ్యులకు కాలనీవాసులకు పేరుపేరునా కృతజ్ఞత ధన్యవాదాలు ు ెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ సర్పంచ్ ధర్మతేజ కోటగిరి సహకార సంఘ సభ్యులు తెల్ల అరవింద్ బాన్సువాడ మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ జుబేర్ సుధాం నవీన్ రాష్ట్ర విద్యార్థి విభాగ శాఖ నాయకులు సాయిబాబా తెల్ల రవికుమార్ మోరే కిషన్ శంకర్ గౌడ్ అశోక్ నజీర్ ఉమాకాంత్ పాల గంగారం ఆలయ కమిటీ వార్డ్ మెంబర్ కన్నం శ్రీనివాస్ పూజారి కన్నం దావులయ్య మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పేగులాలయ్య ఆలయ కమిటీ సభ్యులు కన్నం సాయిలు గడ్డం బాలయ్య బోర్లం పోశెట్టి బోర్ర సాయిలు హాస్గుల రవి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు .



# ప్రభుత్వ డైట్ కరీంనగర్‌లో సైన్స్ లెక్చరర్‌గా వి. మహేష్ చంద్ర ఎంపిక

ఇల్‌ఆలంతకుంట ఆగస్టు 9 తెలంగాణ పత్రిక

ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ, కరీంనగర్‌లో సైన్స్ లెక్చరర్ ఉద్యోగానికి ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు వి. మహేష్ చంద్ర ఎంపికయ్యారు. ఇటీవల నిర్వహించిన నియామక పరీక్షల్లో కంప్యూటర్ పరీక్ష, బోధనా ప్రదర్శన, వ్యక్తిగత ఇంటర్వ్యూలో ప్రతిభ కనబరచి మొదటి ర్యాంకు సాధించారు. ఈ నియామకం పూర్తిగా తాత్కాలిక బదిలీ ప్రాతిపదికన జరుగుతోంది. రెండు దశాబ్దాలకు పైగా బోధనా అనుభవం కలిగిన మహేష్ చంద్ర జీవశాస్త్ర బోధనలో కంప్యూటర్ ఆధారిత పద్ధతులు, అనుభవపూర్వక అభ్యాసం, ప్రాజెక్టుల ద్వారా నేర్చుకోవడం, సామర్థ్య ఆధారిత



బోధన, సైన్స్ ఆవిష్కరణలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను మార్గనిర్దేశం చేశారు. విద్యార్థులను సైన్స్ మరియు ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించి అనేక మందికి మార్గదర్శకత్వం అందించారు. విద్యారంగంలో ఆయన చేసిన సేవలకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ, ఉత్తమ సైన్స్ ఉపాధ్యాయ అవార్డులు లభించాయి. అంతేకాకుండా ఫిన్లాండ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ ఉపాధ్యాయుల అధ్యయన కార్యక్రమంలో తెలంగాణ ప్రతినిధిగా పాల్గొని అక్కడి విద్యా విధానాలు, బోధనా పద్ధతులను అధ్యయనం చేశారు. ఆ అనుభవాలను మన పాఠశాలల్లో వినూత్న బోధనా పద్ధతులతో అనుసంధానించేందుకు కృషి చేశారు. కొత్త బాధ్యతపై మహేష్ చంద్ర మాట్లాడుతూ ఉపాధ్యాయుల నైపుణ్యాభివృద్ధి, సైన్స్ బోధనలో నూతన పద్ధతులు, కంప్యూటర్ వినియోగం, విద్యార్థి కేంద్రిత బోధనను ప్రోత్సహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన విజయానికి సహకరించిన ప్రధానోపాధ్యాయురాలు ఎం. ప్రేమలత,, సహచర ఉపాధ్యాయులు, అధికారులు, మిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సింహాలు ఆడివికె రాజు లు కాదు పర్యావరణ ప్రేమికులు

-కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,ఆగస్ట్ 9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జంతువులు అడవుల్లో ఉండా లి.కానీ జనజీవంలోకి వచ్చి భయభ్రాంతులను సృష్టిస్తున్నా యి నేడు ప్రపంచసింహాలదినో త్సవం అడవుల రారాజుగా పిలువబడే సింహాలు ప్రకృతి సమతుల్యతను కాపాడుటలో ముఖ్యపాత్రనుపోషిస్తాయి.ఇది ఆహార గోలుసులో ముఖ్య మైన స్థానాన్ని కలిగి ఉంటుంది సింహాలు ఇతర జంతువులను చంపి తినడం ద్వారా ప్రకృతి సమతుల్యతచేకూరుతుంది.కానీ సింహాల సంఖ్య తగ్గడా నికి ముఖ్యమైన కారణాలు అడవుల నాశనం, అక్రమ వేట నివాస ప్రాంతాలు కోల్పోవడం మరియు మానవ వన్యప్రాణి ఘర్షణలు ప్రపంచవ్యాప్తంగా ఒకప్పుడు లక్షల సంఖ్యలో ఉ న్న సినిమాలు ఇప్పుడు వేల సంఖ్యలో మాత్రమే మిగిలి ఉ న్నాయి.సుమారు20వేలనుండి 25 వేల వరకు ఉన్నాయి. భారతదేశంలో గుజరాత్ రా ష్ట్రంలోని గీర్ అడువుల్లో మాత్రమే ఆసియాటిక్ సిం హా లునివసిస్తున్నాయి.భారతదేశంలో ఈ సింహాలు



అంతట విస్తరించి ఉండేవి అడవుల నాశనం వేట మొదలు కారణా లవల్ల వీటి సంఖ్య చాలా తగ్గింది 2015 నాటికి లో సింహాల సంఖ్య 523 తన నమోదు అ యింది2020పెరిగిందిసానుకూ ల పరిణామం అయినప్ప టికీ అన్ని సింహాలు ఒకే ప్రాం తం లో ఉండడం వల్ల వ్యాధు లు ప్రకృతి విపత్తులు సంభవిం చే ప్రమాదం ఉందిఅడవులను విచ్చలవిడిగా నరకడం వల్ల ఇప్పటికే కోతుల బెడద తీవ్ర స్థాయిలో ఉంది. కోతుల బెడ దతో వరి తప్ప చాలామంది రైతులు వేరే పంటలు వేయడం లేదు. చిరుతల సంచారం పులుల సంచారం పెరిగి వ్యక్తు లతో పాటు మూగజీవాల ప్రా ణాలు పాటు మనుషులప్రాణా లు పోతున్నాయి. దీనికి మన మే బాధ్యులం.వాటి నివాస స్థానాలు నరికి వేసి ప్రకృతి పర్యావరణం దెబ్బతిస్తున్నాం సింహాలు దినోత్సవం మనలో నే కాదు పిల్లల లో కూడా ఆ స్పృహ పెంచి అడవులను యుద్ధ ప్రతిపాధికన పెంచాలి సమాజం ప్రభుత్వం ఆ దిశగా ముందడుగు వెయ్యాలి.

# వనంలో వన దుర్గామాత

-వివిధ రకాల మొక్కల అలంకరణలో వన దుర్గామాత దర్శనం

-మంజీరా నదీ పాయల్లో భక్తుల పుణ్యస్నానాలు

-డప్పు చప్పుళ్ళు, మేళ తాళాలతో బోనాలు, ఓడిబియ్యం సమర్పణ

పాపన్నపేట, ఆగస్టు 09:(తెలంగాణ పత్రిక)

ఆధ్యాత్మిక వాతావరణం.. ఆలయం చుట్టూ పచ్చని చెట్లు, బండరాళ్లు, గలగల పారే గంగమ్మ పరవళ్ళ.. ప్రకృతి ఒడిలో సేద ద తీరుతున్నామనిపించే అనుభూతి.. మంజీరా నదీ ఏడు పాయలుగా చీలి ప్రవహిస్తున్న ప్రాంతం.. జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.. దేశంలోనే రెండో వనదుర్గామాత ఆలయం.. ఇవన్నీ పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గా మాత క్షేత్రం సొంతం. ఆషాఢ మాసం చివరి ఆదివారం పురస్కరించుకొని వన దుర్గామాతను వనంలో వన





దుర్గామాతగా వివిధ రకాల మొక్కల అలంకరణలో విశేషంగా అలంకరించారు. వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల మొక్కలతో అమ్మవారిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు మంజీరా నదీ పాయలు, చెక్ డ్యామ్ లో పుణ్య స్నానాలు ఆచరించి మనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుళ్ళు, మేళ తాళాలతో బోనాలు, ఓడిబియ్యం సమర్పించారు. మరి కొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. భక్తులు ఆలయ పరిసరాల్లోని షెడ్లు, పచ్చని చెట్ల కింద భోజనాలు చేసి ఇళ్లకు తిరుగుపయనమయ్యారు.

# దేశాయిపల్లె శివారులో గుంతలమయంగా మారిన రహదారి




-తక్షణమే మరమ్మతులు చేపట్టాలని స్థానికుల విజ్ఞప్తి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 09, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం దేశాయిపల్లె గ్రామ శివారులోని రహదారి గుంతలమయంగా మారి ప్రమాదకరంగా తయారైంది. పొదురుపాక నుంచి బోయినపల్లికి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ప్రతిరోజూ రైతులు, ప్రజలు, అధికారులు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నారు. అయినప్పటికీ రహదారి పరిస్థితిని సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై ఏర్పడిన పెద్ద గుంతల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు సరిగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిసినప్పుడు గుంతల్లో నీరు చేరడంతో రహదారి పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. ప్రజలు, రైతులు, అధికారులు నిత్యం రాకపోకలు సాగించే ఈ రహదారిపై వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి రహదారిని పరిశీలించి గుంతలను పూడ్చి, ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని కోరుతున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఏర్పడకముందే అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.




## బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రత్యేక పూజలు

(తెలంగాణ పత్రిక) ఆగస్టు 9:



హైదరాబాద్‌లోని బల్కంపేట ఎల్లమ్మ తల్లి దేవస్థానాన్ని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, ఎల్లమ్మ తల్లి కరుణాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఉండాలని, బల్కంపేట ఎల్లమ్మ ఆలయం ఎంతో ప్రాచీనమైన, ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంగా భక్తుల విశ్వాసాన్ని పొందిందని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి దర్శనానికి తరలివస్తుంటారని ఆమె పేర్కొన్నారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, అభివృద్ధి,ఐశ్వర్యం వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు.ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు, అమ్మవారి ఆశీర్వచనం అందజేశారు.

## లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ సమావేశంలో పాల్గొన్న అడువాల జ్యోతి లక్ష్మణ్



(తెలంగాణ పత్రిక) కరీంనగర్ ఆగస్టు 9:

కరీంనగర్ కొత్తపల్లి వసుధ కన్వెన్షన్‌లో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 జి ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ఇన్‌స్టలేషన్ మీటింగ్ కు హాజరైన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ సమాజంలోని అవసరమైన వర్గాలకు సేవలు అందించడం, విద్య, వైద్యం, మహిళలు, యువత, పేద ప్రజలకు సహాయం చేయడం వంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ నూతన క్యాబినెట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆకాంక్షించారు.

## మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్

-159 మంది రోగులకు పరీక్షలు

-కార్డియాలజీ, న్యూరో, నెఫ్రాలజీ, గ్యాస్ట్రో తదితర విభాగాల్లో సేవలు

(తెలంగాణ పత్రిక) ఆగస్టు 9

సింగరేణి సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ సూచనల మేరకు సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం లో భాగముగా ఆదివారం నాడు సింధు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హైద్రాబాద్ వారిచే కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నందు సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంప్ నిర్వహించబడింది. ఈ మెడికల్ క్యాంప్ నందు కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్య నిపుణులు సేవలు అందించారు. ఈ సందర్భంగా సిఎంఓ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం విషయములో ముందు వరుసలో ఉంటుంది అని సింగరేణి లో పనిచేసే ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలనే ఉద్దేశం తో ఉద్యోగులు హైద్రాబాద్ కు వెళ్ళే అవసరం లేకుండా వారి సౌలభ్యం కొరకు హైద్రాబాద్ లో గల అన్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల వారిచే మన సింగరేణి ఆసుపత్రులలోనే వైద్యం అందిస్తున్నామని, ప్రతీ రెండవ ఆదివారం నాడు సింగరేణి ప్రధాన ఆసుపత్రి లో సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను నిర్వహించుకుంటున్నామని, కావున ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు , పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 159 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. విభాగాల వారీగా రోగుల సంఖ్య కార్డియాలజీ : 56 న్యూరాలజీ: 54,నెఫ్రాలజీ: 9. యురాలాజి : 14,గ్యాస్ట్రో ఎంట్రాలజీ :26, మొత్తం - 159 మంది, అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో నిర్వహించిన ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు లో హెల్త్ ఆఫీసర్ డి లలిత, మెయిన్ హాస్పిటల్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగస్టు 10 జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 9

దమ్మపేట: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న నిర్వహించనున్న జైలు భరో కార్యక్రమంలో జీసీసీ హమాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు పిలుపునిచ్చారు. ఆదివారం జీసీసీ హమాలీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అడ్డగోలు విధానాల వల్ల ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు క్రమంగా హరించబడుతున్నాయని ఆరోపించారు. ప్రజలకు చెందాల్సిన సంపద, వనరులు బడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిపై నిర్బంధాలు, నిరంకుశ చట్టాలతో అణచివేతకు పాల్పడుతున్నారని అన్నారు. కార్మికులు, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఎలాంటి ఒత్తిళ్లకు భయపడకుండా ఐక్యంగా ఉద్యమించాలని రఘు పిలుపునిచ్చారు. ఆగస్టు 10న జరిగే జైలు భరో కార్యక్రమంలో జీసీసీ హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలపై తమ నిరసనను తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు కవులూరి రామకృష్ణ, భోగ్యం సత్యం, రమేష్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ తొండుపల్లి పోచమ్మ దేవాలయంలో బోనాల పూజలు

-కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల ఎం పి కొండ విశ్వేశ్వర్ రెడ్డి



రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 09 తెలంగాణ పత్రిక.

బోనాల పండుగ సందర్భంగా శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని తొండుపల్లి గ్రామంలో ప్రసిద్ధి గాంచిన పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షుడు రాజ్‌భూపాల్ గౌడ్ ముఖ్యఅతిథులుగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో డప్పు చప్పులతో వాతావరణం భక్తి శ్రద్దలతో నిండిపోయింది. బిజెపి రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు బాత్కు శ్రీనివాస్ యాదవ్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి, రాజ్ భూపాల్ గౌడ్ కు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ సంస్కృతి ప్రతీక అయిన బోనాల పండుగ అందరికీ సుఖసంతోషాలు కలిగించాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు మహేందర్, రాజెందర్ రెడ్డి మున్సిపల్ అధ్యక్షుడు, ఏం విజయభాస్కర్ రెడ్డి మున్సిపల్ జనరల్ సెక్రెటరీ, వంశీ యాదవ్ మున్సిపల్ బీజేవైఎం అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ఎ జగజీవన్ రెడ్డి, జనార్ధన్, గోరక్ కుమార్, వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి ప్రెస్ క్లబ్ ఆర్థిక సాయం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 09, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గజ్జల శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఆయన కుటుంబానికి బోయినపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించారు. జర్నలిస్టు కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు అతికం రాజశేఖర్ గౌడ్, గడ్డం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అడవి నుండి ఆదివాసీలను వేరు చేసే కుట్రలను తిప్పికొడదాం







-ఆదివాసి హక్కుల రక్షణకై భవిష్యత్తు పోరాటాలు.

-ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 9

కార్పొరేటు శక్తుల లాభాల కోసం అడవి నుండి ఆదివాసీలను దూరం చేసే కుట్రను తిప్పి కొట్టాలని ఆదివాసి హక్కుల రక్షణకై పోరాటాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక కొమరం భీం కాలనీలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కొమరం భీం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి హక్కుల దినోత్సవంగా ప్రకటించినప్పటికీ ఏ దేశం కూడా వారి హక్కులను కాపాడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకించి భారతదేశంలో ఆదివాసీలను అడవి నుండి వేరు చేసి వేల సంవత్సరాల నుండి ఆదివాసీలు కాపాడుతున్న అడవులను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్టపెట్టే కుట్రలు నేటి పాలక ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆయన విమర్శించారు. గిరిజన చట్టాలు ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో గిరిజనులకు హక్కులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ఆయన ఆరోపించారు. నేటికీ పోడు సాగు చేసుకుంటున్నా గిరిజనులకు పట్టాలు ఇవ్వకపోగా ఫారెస్ట్ ప్రభుత్వాల వేధింపులు ఎక్కువయ్యాయని ఆరోపించారు. ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసి హక్కుల రక్షణకై పోరాటాలు నిర్వహించే కర్తవ్యం తీసుకోవాలని అడవులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ నాయకులు బాలకృష్ణ రాములు రఘు జబ్బా సంధ్య సమ్మక్క నసూర్ భారతమ్మ గణేష్ నిహారిక జ్యోతి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడే సిపిఐ పార్టీ ప్రజా చైతన్య యాత్ర ను విజయవంతం చేయాలి. కోడం స్వామి

ఓదెల ఆగస్టు 09 తెలంగాణ పత్రిక



భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆగస్టు 10 నుండి 13వ తేదీ వరకు సిపిఐ పార్టీ పెద్దపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్న సందర్భంగా ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా తెలంగాణ పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ తెల్ల దొరల కాలంలోనే పురుడు పోసుకొని సంపూర్ణ స్వాతంత్రం కోసం పిలుపునిచ్చిన దేశవ్యాప్తంగా అనేక సంస్థానాల్లో జాగిర్దారులు జమీందారులకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం బానిసత్వ విముక్తి కోసం పోరాడింది నిజాం నిరాకుష పాలన అంతం కావాలని ప్రపంచ ప్రఖ్యాతి రైతంగ సాయుధ పోరాటం జరిపి వేలాదిమంది అమూర్తెనారు అని అన్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో స్వతంత్ర సమరయోధులు. బద్దం ఎల్లారెడ్డి అన్న బేరి ప్రభాకర్ రావు చూపిన ఎర్రబాటలో మన పెద్ద పెల్లి తాలూకా కూడా నడిచింది అని త్యాగదనులు గట్టెపల్లి మురళి సాదుల నంబయ్య ఎల్ ముత్తయ్య తదితరుల నాయకత్వం వహించారు సింగరేణి బొగ్గు గనులలో గోదావ రిఖనిలో ప్రారంభమైన నాటి నుండి అమరజీవి మాదిరెడ్డి భాస్కరరావు వ్యవస్థాపకులుగా ఏఐటియుసి కార్మిక సంఘం ఏర్పాటు 65 ఏళ్లుగా విశేషాలు కృషి సలుపుతున్నది అనేక ప్రజా ఉద్యమాలకు ఊపిరిచ్చి నిలుస్తున్నదే భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు సిపిఐ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో జాతీయ పార్టీగా ప్రముఖ పాత్ర వహించిందని ఈ పరిస్థితిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రజా చైతన్య యాత్రతో జనాన్ని జాగృతం చేయాలని తలపెట్టింది నేడు మనువాద మతోన్మాద ఆర్ఎస్ఎస్ ఆదేశాలతో నడుస్తున్న బిజెపి పరిపాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతున్నదని నియంతృత్వ దూరంలో పెరుగుతున్నాయి ప్రధాని విదేశీ పర్యటనలు ఎక్కువ స్వదేశానికి ఒరిగింది తక్కువ అని ఆయన దుయ్యబట్టారు ఈ సందర్భంగా ఆగస్టు 10న పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో ప్రారంభమై ప్రజా చైతన్య యాత్ర ప్రారంభమై ఓదెల మండలానికి చేరుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి. మరియు రాష్ట్ర ప్రధాన కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కలవేణి శంకర్ పాల్గొంటున్నారని ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు సిపిఐ పార్టీ అభిమానులు పార్టీ అనుబంధ సంఘ నాయకులు భారీ ఎత్తున పాల్గొని ఈ విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి అన్నారు

# జల్-జంగల్-జమీన్" నినాదంతో మార్మోగిన ఆళ్ళపల్లి ఆదివాసీ దినోత్సవం

-అడవి హక్కులు కాపాడాలి

-5వ షెడ్యూల్ అమలు చేయాలని డిమాండ్

ఆళ్ళపల్లి ఆగస్టు 9(తెలంగాణ పత్రిక)



ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆళ్ళపల్లి మండలంలో గ్రామ గ్రామాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఆదివాసీ జెండాలు ఆవిష్కరించారు. మర్కోడులో సర్పంచ్ సుతారి రమాదేవి, తునికిబండలో మోకాళ్ళ చంద్రశేఖర్, అనంతోగులో కల్తీ వెంకటేశ్వర్లు, రాయిపాడులో ఊకే చిన పాపయ్య,సుద్దరేవులో, కొమరం ప్రభాకర్, ఆధ్వర్యంలో సభలు జరిగాయి.మండల కేంద్రంలో జోగ రాంబాబు జెండా ఎగురవేశారు. పాయం రమేష్,అధ్యక్షతన జరిగిన సభలో పాయం నరసింహారావు,పెండకట్ల పాపారావు, పడిగ సమ్మయ్య, తుమ్మ నాగరాజు,కొమరం సత్యనారాయణ తదితరులు మాట్లాడారు.ఆదివాసీల హక్కులపై దాడులు ఆపాలని, 5వ షెడ్యూల్ పూర్తిగా అమలుచేయాలని,జల్-జంగల్-జమీన్ హక్కులు కాపాడాలని, ఆదివాసీ భూముల అన్యాక్రాంతం ఆపి హక్కుపత్రాలు ఇవ్వాలని, పోడు సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి రాష్ట్ర ఉమ్మడి కార్యాచరణ సమితి నాయకులు తుమ్మ నాగరాజు, కొమరం సత్యనారాయణ, బట్టు సురేష్, సుతారి కృష్ణ, గోగ్గల గాదెరాజు, గౌరబోయిన సుబ్బారావు, గొగ్గల వినోద్, కొమరం వెంకటేశ్వర్లు, కొమరం వెంకటకృష్ణ,జారా భాస్కర్,ఈసం సాంబశివరావు తో పాటు వివిధ గ్రామాల దొరలు,పటేళ్లు,మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని హక్కుల పరిరక్షణ దినంగా జరపాలి

తెలంగాణ పత్రిక దమ్మపేట, ఆగస్టు 9:




ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసీల హక్కుల పరిరక్షణ దినంగా జరుపుకోవాల్సిన అవసరం ఉందని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అమర్లపూడి రాము అన్నారు. ఆదివారం దమ్మపేట మండలంలోని లింగాలపల్లి, గురవాయిగూడెం, గండుగులపల్లి, దమ్మపేట గ్రామాల్లో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్, అఖిల భారత ఐక్య రైతు సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాలు ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో అమర్లపూడి రాము మాట్లాడుతూ.. ఒకప్పుడు అడవులను స్వేచ్ఛగా అనుభవిస్తూ, ప్రకృతితో మమేకమై జీవించిన ఆదివాసీల హక్కులను నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆరోపించారు. ఆదివాసీలను అడవుల నుంచి దూరం చేసే ప్రయత్నాలను ప్రభుత్వాలు తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. టైగర్ జోన్‌ల పేరుతో ఆదివాసీలను అడవుల నుంచి తరలించడం, వారి హక్కులను హరించడం సరికాదన్నారు. ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే జీవోలు, విధానాలను వెంటనే రద్దు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదివాసీ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజాస్వామ్యవాదులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అటవీ హక్కుల చట్టం సహా ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీలో చేరికలు దమ్మపేటలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ మండల నాయకుడు పండూరి వీరబాబు నాయకత్వంలో పాపారావు, సోమవరపు నారాయణ, పాల వెంకమ్మ, పాల సూరి తదితరులు పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి నాయకులు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో లింగాలపల్లి గ్రామ సర్పంచ్ ఊకే అప్పారావు, చేప ముత్యాలరావు, వాడే గిరి, కాక రాజు, సున్నం కృష్ణారావు, తామ రాముడు, కుంజ పాపారావు, తాటి ముత్యాలరావు, బండి ఆదినారాయణ, కేసరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలను గాలికి వదిలేసిన కాంగ్రెస్



-మోడీకి షాక్ ఇచ్చిన జంతర్ మంతర్ పోరాటం
-మార్పు కోసమే జనచైతన్య యాత్రలు
-సిపిఐ నేత భాగం

మధిర, తెలంగాణ పత్రిక ;ఆగస్టు 9:

ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ గాలికి వదిలేసిందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. ఉచిత బస్సు హామీ తప్ప ఏ హామీని సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. సిపిఐ జనచైతన్య యాత్రలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని మల్లవరం, మధిర , మడుపల్లి గ్రామాలలో యాత్ర నిర్వహించారు. పలుచోట్ల అరుణ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన పలు సభలలో హేమంతరావు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్కటి సంపూర్ణంగా అమలు కాలేదని, రుణమాఫీ అసంపూర్తిగానే జరిగిందన్నారు. పంటల బీమా, రైతు బీమా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు నెలకు రూ. 2500, తులం బంగారం సహా పలు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలు పడుతుండటంతో రసాయనిక ఎరువుల కొరత ఏర్పడిందని, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని హేమంతరావు సూచించారు. ప్రజలు ప్రభుత్వ పాలనను గమనిస్తున్నారని ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పాలన సాగాలన్నారు. జంతర్ మంతర్ లో యువత సాగించిన పోరాటం మోడీకి షాక్ ఇవ్వడమే కాక భవిష్యత్తు పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందన్నారు. తాము ఏం చేసినా చెల్లుబాటు అవుతుందిలే అన్న నిరంకుశ ధోరణిలో వ్యవహరిస్తున్న మోడీ ఇప్పటికైనా యువతను వేధించడం మానుకోవాలన్నారు. ఎన్నో ఆశలతో నీట్ పరీక్షలు రాసిన లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో మోడీ సర్కార్ చెలగాటమాడు తుందని హేమలతారావు ఆరోపించారు. మోడీ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని కేవలం మతం పేరుతో ప్రజలను విభజించి లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఉన్మాదం తలకెక్కి ఉద్యోగ కార్మిక వర్గాలలోను మత వివక్షతో ఇబ్బందులు పెడుతున్నారని హేమంతరావు తెలిపారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షల జమ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం సహా ఏ ఒక్క హామీ అమలు చేయకపోగా ప్రజలపై భారాలు మోపుతూ ప్రజలను బతకలేని స్థితికి నెట్టివేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజలు చైతన్యవంతులై మార్పు దిశగా ఆలోచన చేయాలని లేని పక్షంలో దేశ భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుందన్నారు. మార్పు అత్యంత వేగంగా జరగాలని సిపిఐ కోరుతుందని ఆ దిశగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని హేమంతరావు తెలిపారు. మల్లవరం, మడిపల్లి గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. అమరులు ఊట్ల సాంబయ్య, మందడపు నాగేశ్వరరావు, మచ్చా హనుమంతరావు స్మారక స్థూపాల వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రరాబాబు, ఏపూరి లతాదేవి, సిద్ధినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, బెజవాడ రవి, సిహెచ్ సీతామహాలక్ష్మి, మిడికంటి వెంకటరెడ్డి, ఏనుగు గాంధీ, ఎం ఏ రహీం, యంగల ఆనందరావు, ప్రజా సంఘాల బాధ్యులు బత్తినేని నీరజ, ఇటికాల రామకృష్ణ, మడుపల్లి లక్ష్మణ్ పగిళ్ల వీరభద్రం, తాటి నిర్మల, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆగస్టు 10న జిల్లా కేంద్రంలో ర్యాలీ, ధర్నా

-అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి
-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 09, తెలంగాణ పత్రిక



ఆగస్టు 10న సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ర్యాలీ, ధర్నా కార్యక్రమంలో అన్ని రంగాల కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కూలీలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్ పిలుపునిచ్చారు. ఆదివారం బోయినపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మికులు, రైతులు, సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు.ఎందరో పోరాటయోధుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్ర్యాన్ని విదేశీ సంస్థలకు, కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టే విధానాలను వ్యతిరేకించాలని అన్నారు. నాడు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు కార్పొరేట్ పెట్టుబడిదారులు, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా ఆగస్టు 10న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కాలేజీ గ్రౌండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు.జిల్లాలోని వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కూలీలు, సన్నకారు, చిన్నకారు రైతులు, సామాన్య ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్‌తో పాటు నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు మంజుల, గండి అనూష, ఎలిగేటి మమత, పినకాటి కిష్టయ్య, బొజ్జ షర్మిల తదితరులు పాల్గొన్నారు.

# మైలర్ దేవ్ పల్లి డివిజన్ లో ఘనంగా బోనాల వేడుకలు



- పలు అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 09 తెలంగాణ పత్రిక.

తెలంగాణ రాష్ట్ర విశిష్ట పండుగ ఆషాడ బోనాల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలర్ దేవ్ పల్లి డివిజన్ లోని, కాటేదాన్, బుద్వేలు, మదుబన్ కాలనీ, పద్మ సాలిపురం,పరిధిలో పండుగ వాతావరణం నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మైలర్ దేవ్ పల్లి పరిధిలోని పలు అమ్మవారి దేవాలయాలను సందర్శించారు. వివిధ దేవాలయాలకు విచ్చేసిన ఆయన, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తన మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# జగద్గిరిగుట్టలో ఘనంగా ఆషాఢ మాస బోనాలు

-తెలంగాణ సంస్కృతి--సంప్రదాయాలకు ప్రతీకగా వేడుకలు
-అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు..
-ఆలయాల వద్ద పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 9:





ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జగద్గిరిగుట్టలో బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను స్థానికులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించగా.. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను నెత్తిన ఎత్తుకుని అమ్మవారి ఆలయాలకు తరలివచ్చారు. ఆషాఢ మాసం ప్రారంభం నుంచి తెలంగాణ వ్యాప్తంగా బోనాల ఉత్సవాలు కొనసాగుతున్న నేపథ్యంలో జగద్గిరిగుట్టలోనూ పండుగ సందడి నెలకొంది. ఉదయం నుంచే ఆలయాల వద్ద భక్తుల రద్దీ కనిపించింది. మహిళలు నూతన వస్త్రధారణతో, సంప్రదాయ పద్ధతిలో బోనాలను సిద్ధం చేసి అమ్మవారికి సమర్పించారు. బోనం అంటే కేవలం నైవేద్యం మాత్రమే కాకుండా.. తెలంగాణ ప్రజల ఆత్మీయ భక్తి, గ్రామీణ జీవన విధానం, తరతరాలుగా కొనసాగుతున్న సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా భావిస్తారు.

**ప్రత్యేక పూజలు.. భక్తుల సందడి**

బోనాల సందర్భంగా ఆయా ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు, హారతులు నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్న భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి కృపతో కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని భక్తులు ప్రార్థించారు.

**తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం**

తెలంగాణ బోనాల పండుగకు ప్రత్యేకమైన చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యం ఉంది. మహిళలు నెత్తిన బోనం పెట్టుకుని అమ్మవారికి సమర్పించడం ఈ పండుగలో ప్రధాన ఆకర్షణ. బోనం తయారీలో అన్నం, పాలు, బెల్లం తదితరాలను ఉపయోగించి దానిని పసుపు, కుంకుమ, వేప ఆకులు, పూలతో అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. వేపాకులు, పసుపు, కుంకుమలతో అలంకరించిన బోనం తెలంగాణ సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబిస్తుంది. బోనాల సందర్భంగా నిర్వహించే పోతరాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, మహిళల కోలాటాలు తదితర సంప్రదాయ కార్యక్రమాలు పండుగకు మరింత శోభను తీసుకొచ్చాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ఉత్సాహంగా పాల్గొనడంతో జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

**తరతరాలకు స్ఫూర్తిగా సంప్రదాయాలు**

ఆధునిక జీవన విధానంలోనూ తెలంగాణ ప్రజలు తమ మూలాలను, సంప్రదాయాలను మరిచిపోకుండా బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం విశేషం. ముఖ్యంగా యువత, చిన్నారులు సైతం బోనాల వేడుకల్లో పాల్గొంటూ తెలంగాణ సంస్కృతి ప్రత్యేకతను తెలుసుకుంటున్నారు. పండుగ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. జగద్గిరిగుట్టలో జరిగిన ఆషాఢ బోనాల వేడుకలు తెలంగాణ ప్రజల భక్తి, ఐక్యత, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనంగా నిలిచాయి. భక్తుల జయజయధ్వానాలు, డప్పు చప్పుళ్లు, అమ్మవారి నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పలువురు పేర్కొన్నారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## ఎరువుల ధరలు తగ్గించకపోతే ఉద్యమం సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా

-హామీల అమలకు ప్రజా చైతన్య యాత్ర ఆళ్లపల్లిలో భారీ బైక్ ర్యాలీ





ఆళ్లపల్లి ఆగస్టు 9 (తెలంగాణ పత్రిక)

కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలు విపరీతంగా పెంచి రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని, వెంటనే ధరలు తగ్గించి సరిపడా ఎరువులు సరఫరా చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా డిమాండ్ చేశారు.ఆదివారం ఆళ్లపల్లి మండలంలో సిపిఐ "ప్రజా చైతన్య యాత్ర" 4వ రోజు కార్యక్రమంలో భాగంగా రాయపాడు నుండి ఆళ్లపల్లి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల ధరలు ఆకాశంలో,పంట ధరలు భూమిలో ఉన్నాయి అని కేంద్రాన్ని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం,అర్హులందరికీ ఇందిరమ్మ ఇళు ్ల,మహాలక్ష్మి పథకం వెంటనే అమలు చేయాలన్నారు.ఆళ్లపల్లి మండలంలో పోడు భూములకు పట్టాలు,పెద వెంకటాపురానికి 3 ఫేస్ కరెంటు,ఆళ్లపల్లి-అనిశెట్టిపల్లి డబల్ రోడ్డు,మామకన్ను-బట్టుపల్లి బ్రిడ్జి పనులు చేపట్టాలని కోరారు.కార్యక్రమంలో రైతు సంఘం నేతలు ముత్యాల విశ్వనాథం,నరాతి ప్రసాద్, నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి,రేసు ఎల్లయ్య,వర్క అజిత్,భూక్య శ్రీనివాస్,నిమ్మల రాంబాబు,ధనలక్ష్మి, సర్పంచ్ వజ్జ ఉమా తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కిషోర్‌రెడ్డి

-కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా బోనాల వేడుకలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 9:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన బోనాల వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ కో-ఆర్డినేషన్ వైస్ చైర్మన్ శ్రీ బొంగునూరి కిషోర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. పోచంపల్లి, బౌరంపేట్, సూరారం రాజీవ్‌గాంధీనగర్, సాయిబాబానగర్, సూరారం కాలనీ, బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ కాలనీ, బహదూర్‌పల్లి ఇందిరమ్మ కాలనీ, గండిమైసమ్మ శ్రీరామ్‌నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన బోనాల వేడుకల్లో కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయా ఆలయాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల జీవన విధానంతో ముడిపడిన బోనాల పండుగకు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేలా బోనాల వంటి పండుగలను ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. బోనాల సందర్భంగా ఆయా ప్రాంతాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల వద్ద భక్తి శ్రద్ధలతో పూజలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల డప్పుచప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలు, మహిళల బోనాల ఊరేగింపులతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్‌రెడ్డి, సాధు యాదవ్, శ్రీశైలం యాదవ్, మహేందర్‌రెడ్డి, అమర్ పటేల్, పద్మారావు, కిరణ్, కృష్ణ, మహేష్ తదితరులతో పాటు టీమ్ బీకేఆర్ సభ్యులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ ఆశయాల స్ఫూర్తితో ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం





-భాష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి.
-ఆదివాసీ యువత విద్య, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.
-అశ్వారావుపేటలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణ చేసిన మంత్రి సీతక్క

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దానసరి అనసూయ (సీతక్క) హాజరయ్యారు. జిల్లాకు విచ్చేసిన మంత్రి సీతక్కకు ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు, కొమ్ము డాన్స్‌లతో ఆదివాసీ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సీతక్క, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ తదితరులు ఆదివాసీ ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా అశ్వారావుపేట ప్రధాన కూడలికి చేరుకున్నారు. అశ్వారావుపేట ప్రధాన కూడలిలో ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొమరం భీమ్ విగ్రహాన్ని మంత్రి సీతక్క, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ కలిసి ఆవిష్కరించారు. అనంతరం కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం కోసం కొమరం భీమ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అశ్వారావుపేటలో కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆదివాసీ జేఏసీ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఆదివాసీల పోరాట చరిత్ర ఎంతో గొప్పదని మంత్రి తెలిపారు . కాకతీయుల పాలనకు వ్యతిరేకంగా సమ్మక్క-సారలమ్మ చేసిన పోరాటం నుంచి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు, నిజాం పాలనకు వ్యతిరేకంగా కొమరం భీమ్ చేసిన పోరాటాల వరకు ఆదివాసీలు తమ హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ కోసం నిరంతరం పోరాడారని తెలిపారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడంతో పాటు వారికి న్యాయంగా దక్కాల్సిన హక్కుల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి అన్నారు. ఏ కులానికీ, ఏ ప్రాంత ప్రజలకూ వ్యతిరేకంగా ఆదివాసీలు లేరని, తమకు న్యాయంగా రావాల్సిన హక్కుల కోసం మాత్రమే పోరాడుతున్నారని స్పష్టం చేశారు. అడవిపై హక్కులు, భూమిపై హక్కులు, విద్య, ఉపాధి, గృహాలు తదితర ప్రాథమిక అవసరాలు ఆదివాసీలకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆదివాసీ ప్రాంతాల నుంచి తమ సమస్యలను చెప్పుకునేందుకు వచ్చే ప్రజలను అధికారులు గౌరవంగా చూడాలని మంత్రి సూచించారు. పేదలు, చదువు లేని వారు తమ సమస్యలతో వచ్చినప్పుడు వారిని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరి వినతిని ఓపికగా విని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు .ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు వివిధ శాఖల ద్వారా సుమారు రూ.1,200 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్, గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాల శాఖల ద్వారా నియోజకవర్గానికి అవసరమైన మరిన్ని అభివృద్ధి పనులను మంజూరు చేయించేందుకు తన వంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కొమరం భీమ్ "జల్, జంగల్, జమీన్" నినాదంతో పోరాటం చేశారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు ప్రధాన అంశాలుగా నిలిచాయని తెలిపారు. కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో సాధించుకున్న తెలంగాణలో ఆదివాసీ బిడ్డలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ యువత విద్యారంగంలో మరింత ముందుకు వెళ్లాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత అభివృద్ధి చెందితేనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆదివాసీల భాష, సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, గోత్రాలు, జీవన విధానమే వారి అస్థిత్వమని మంత్రి సీతక్క అన్నారు. ఎంత ఉన్నత స్థానానికి ఎదిగినా తమ మూలాలను, మాతృభాషను, సంస్కృతిని, సంప్రదాయాలను మరచిపోకూడదని సూచించారు. మన భాష, మన వేషం, మన సంస్కృతి, మన సంప్రదాయాలే మన గుర్తింపు. వాటిని కాపాడుకుంటూ భావితరాలకు అందించాలి అని మంత్రి పిలుపునిచ్చారు. కొమరం భీమ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆదివాసీ సమాజ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి సీతక్క తెలిపారు. ఆదివాసీ సమాజ విద్యాభివృద్ధికి కృషి. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదివాసీ సమాజంలో ఐక్యత, చైతన్యం, విద్యాభివృద్ధి పెంపొందించాలనే లక్ష్యంతో అనేక సంవత్సరాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆదివాసీ సమాజానికి స్ఫూర్తినిచ్చే కార్యక్రమమన్నారు. ఆదివాసీ యువత విద్యారంగంలో మరింత ముందుకు వెళ్లాలని, ఉన్నత విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో కొమరం భీమ్ పేరుతో ఏర్పాటు చేయనున్న అర్బన్ పార్కును మరింత అభివృద్ధి చేయడంతో పాటు అక్కడ గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయాలనే ఆకాంక్ష ఉందన్నారు. ఆదివాసీల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం భావితరాలకు తెలిసేలా మ్యూజియం,గిరిజన విద్యా వికాశం భవనం ఏర్పాటు చేయడానికి అవసరమైన సహకారం అందించాలని మంత్రి సీతక్కను కోరారు. ఆదివాసీ సంక్షేమం, సంస్కృతి పరిరక్షణకు ప్రాధాన్యత : కలెక్టర్ అంకిత్ జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఆదివాసీ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. కొమరం భీమ్ వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. కొమరం భీమ్, రాంజీ గోండు, సమ్మక్క-సారలమ్మ వంటి ఆదివాసీ వీరుల పోరాట చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీల భాష, సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు విద్య, వైద్యం, మౌలిక వసతులు, ఉపాధి తదితర రంగాల్లో అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో చైతన్యం, ఐక్యతను పెంపొందించడంతో పాటు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పిస్తాయని కలెక్టర్ అన్నారు . ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు,ఆదివాసీ జేఏసీ నాయకులు, వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు, కొండరెడ్డి, నాయకపోడు తదితర గిరిజన వర్గాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఘనంగా మహంకాళి అమ్మవారి బోనాలు

**-గంభీరావుపేట గౌడ సంఘం ఆధ్వర్యంలో**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 9**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ మాస మహంకాళి అమ్మవారి బోనాల వేడుకలను ఆదివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం చెందిన మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మ వారికి సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించారు. బోనాల వేడుకతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభనుసంతరించుకున్నాయి. మహిళలు భక్తిగీతాలు, బోనాల పాటలతో ఆకట్టుకున్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ఈ





సందర్భంగా గౌడ సంఘం పెద్దలు మాట్లాడుతూ.. ఆషాఢ మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది ఆషాఢ బోనాల వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు సభ్యులంతా ఐక్యంగా ఉంటూ ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలని వారు సూచించారు. బోనాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, మహిళలు, యువతతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు

# నాగరాజుపల్లిలో వైభవంగా పోచమ్మ తల్లికి బోనాల సమర్పణ

**-ఆషాఢ మాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**

**-మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు**

**-సర్పంచ్ ముక్కెర లింగం, ఉప సర్పంచ్ చేర్యాల రాజు ఆధ్వర్యంలో ఏర్పాట్లు**

**నంగునూరు, ఆగస్టు 9(తెలంగాణ పత్రిక):**

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నాగరాజుపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలను నెత్తిన ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు. గ్రామానికి ఎలాంటి ఆపదలు రాకుండా చూడాలని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆషాఢ మాసంలో గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో కొలవడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా నాగరాజుపల్లిలో నిర్వహించిన బోనాల కార్యక్రమానికి మహిళలు సంప్రదాయ





దుస్తుల్లో హాజరై బోనాలను సమర్పించారు. డప్పు చప్పుళ్లు, భక్తి గీతాలు, అమ్మవారి నామస్మరణతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

**మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు**

బోనాల కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బోనాల ఊరేగింపు మార్గంలో అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు భక్తులు ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేపట్టారు. మహిళల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. గ్రామ ప్రజల సహకారంతో బోనాల కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ ఏర్పాట్లను సర్పంచ్ ముక్కెర లింగం, ఉప సర్పంచ్ చేర్యాల రాజు ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. గ్రామ ప్రజలకు, బోనాల ఉత్సవానికి హాజరైన మహిళలకు అవసరమైన సౌకర్యాలు అందేలా వారు ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముక్కెర లింగం మాట్లాడుతూ గ్రామదేవత పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో సంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రజలందరి సహకారంతో కొనసాగిస్తామని తెలిపారు. ఉప సర్పంచ్ చేర్యాల రాజు మాట్లాడుతూ బోనాల ఉత్సవాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. భక్తులకు, ముఖ్యంగా మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బోనాల సమర్పణ అనంతరం భక్తులకు అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు

**-బోనాల వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 9:**

జీడిమెట్ల 132వ డివిజన్ పరిధిలోని సుచిత్ర--వెన్నెలగడ్డ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బోనాల పండుగ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవ్‌రెడ్డి, వీరారెడ్డి నరేందర్‌రెడ్డి, సతీష్ శనివారం ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కమిటీ



సభ్యులు నాయకులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

**ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి**

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. జగన్మాత రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సుఖశాంతులతో, ఆనందంగా, ఆరోగ్యంగా వర్ధిల్లాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయ పరిసరాల్లో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పండుగ సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు



**-మాజి ఎంఎల్ఎ చల్లా**

**ఆత్మకూరు, ఆగస్టు 09 (తెలంగాణ పత్రిక):**

దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు నల్లబెల్లికి విచ్చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను కలిసిన నాయకులు నియోజకవర్గంలోని రాజకీయ, ప్రజా పరిస్థితులపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం కేసీఆర్ దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుదర్శన్‌రెడ్డి మృతి పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ స భ్యులకుధైర్యంగా ఉండాలని సూచించారు. సుదర్శన్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసు కుంటూ ఆయన చేసిన ప్రజా సేవలను స్మరించుకు న్నారు. కేసీఆర్ వెంట వచ్చిన నాయకులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు కూడా సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా నల్లబెల్లిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేసీఆర్ పర్యటన సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షించారు. కేసీఆర్‌కు స్వాగతం పలికిన వారిలో నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.



# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న హన్మంత్‌రెడ్డి

**-అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు.. ప్రజలకు శుభాకాంక్షలు**



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 9:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు. బాచుపల్లి, నిజాంపేట్ 2బీహెచ్‌కే, బండారి లేఅవుట్, మల్లంపేట్ ప్రాంతాల్లోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ, శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ ఆలయాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకుని నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో శాంతి, అభివృద్ధి, సౌభ్రాతృత్వం మరింతగా వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు.

**తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు**

అనంతరం హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ఘనమైన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ పవిత్ర పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. బోనాల సందర్భంగా ఆయా ఆలయాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద పండుగ సందడి నెలకొంది. ఈ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# తిమ్మాయిపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

**-భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన మహిళలు. శివసత్తుల పూనకాలు డప్పుచప్పుళ్లతో వైభవంగా ఊరేగింపు**



**నంగునూరు, ఆగస్టు 9 (తెలంగాణ పత్రిక):**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామంలో ఆషాఢ మాసం చివరి ఆదివారం సందర్భంగా పోచమ్మ బోనాల వేడుకలను రెడ్డి సంఘం



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవత పోచమ్మ తల్లికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాలను నెత్తిన ఎత్తుకున్న మహిళలు సంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేక అలంకరణలతో ఆలయానికి తరలివచ్చారు. అనంతరం పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. బోనాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శివసత్తుల పూనకాలు, డప్పుచప్పుళ్లు, భక్తుల జయజయధ్వానాల మధ్య పోచమ్మ తల్లి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షుడు చల్లారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, గ్రామంలో సుభిక్షం నెలకొనాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. గ్రామ దేవత ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు, రెడ్డి సంఘం సభ్యులు, మహిళలు, చిన్నారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# తారాకరామ నగర్ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం





**జగిత్యాల, ఆగస్టు 9:**

జగిత్యాల పట్టణంలోని తారాకరామ నగర్ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జెల్ల రవీందర్ హాజరై నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. పద్మశాలి సమాజ అభివృద్ధికి, సంఘ సభ్యుల సంక్షేమానికి నూతన కార్యవర్గం ఐకమత్యంతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా బుద్ధారపు ఈశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కాముని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కోమాకుల రమేష్, కోశాధికారిగా ఎనుగందుల ప్రతాప్ సహాయ కార్యదర్శిగా పసుల తిరుపతి ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా వంగరి భూమరాజం, వెంగల్ దాసు గంగాధర్, బుద్ధారపు పురుషోత్తం, ఎనుగందుల శంకరయ్య, రాంపెల్లి భూమేశ్వర్, సుందరగిరి మోహన్, ఆడెపు అనసూర్య, తాటిపాముల లక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గం సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పద్మశాలి సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేయడం, విద్యా, సామాజిక, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం, అవసరమైన వారికి అండగా నిలవడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. తారాకరామ నగర్‌లో పద్మశాలి సేవా సంఘాన్ని మరింత బలోపేతం చేసి భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం నాయకులు, సభ్యులు, కుల పెద్దలు, మహిళలు, యువత తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.




## అగస్టు 31 న మాలలు ఛలో సెక్రటేరియట్ ముట్టడి

**-జాతీయ మాలల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 9**




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసెల చంద్రం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ అశాస్త్రీయమైన యస్సీ వర్గీకరణ,ఏకపక్ష రోస్టర్ విదానానికి నిరసనగా సెక్రటేరియట్ ముట్టఢీ మాలలు విద్యా, ఉద్యోగ, అవకాశాలు అందని ద్రాక్షలా మారాయి అందుకే ముట్టఢీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల భవిష్యత్ ను నాశనం చేస్తున్నాడు రోస్టర్ మార్చకపోతే ప్రభుత్వాన్ని మరుస్తాం, ఆ సత్తా మాలలకు ఉంది జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు అన్ని మాలసంఘాలు, మాల మేదావులు,, మాల విద్యార్థి, యువత కలిసిరావాలని యస్సీ వర్గీకరణ అనంతరం గ్రూప్ 3 లో ఉన్న మాల దాని అనుభంద 25 కులాలకు విద్యా, ఉద్యోగాలల్లో, ప్రమోషన్లలో తీవ్ర అన్యాయం జరుగుతుంది అని వాపోయారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల భవిష్యత్ ను నాశనం చేస్తున్నాడు, తడిగుడ్డతో మాలల గొంతు కోస్తున్నాడని అన్నారు, యస్సీ రోస్టర్ విధానం వల్ల మాల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది, ఇప్పటివరకు ప్రకటించిన 14 జాబ్ నోటిఫికేషన్ లలో యస్సీ గ్రూప్ 3 లోని మాల అనుబంద కులాల విద్యార్థులకు ఒక్క పోస్ట్ కూడా రావడం లేదని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు మాలల వ్యతిరేక ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రోస్టర్ ను సవరించకపోతే ప్రభుత్వాన్ని మార్చేస్తారని దోసల చంద్రం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ నిరంకుశ విధానాలను తెలవడానికి మాలల విద్యా ఉద్యోగ అవకాలను గండి కొడుతున్న సందర్భంగా ఈ నెల అగస్టు 31 న సెక్రటేరియట్ ముట్టడీకి పిలుపునిస్తున్నాము, మాలలు, ప్రజాస్వామిక వాదులు మద్దతివ్వాలని తెలిపారు మాలల కు విద్యా, ఉద్యోగ అవకాలపట్ల తీవ్ర అన్యాయం జరుగుతుంది, రోస్టర్ లో 20 లోపు మూడు పాయింట్ లు ఇవ్వాలి, మాలలు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు,లి దోసల చంద్రం మాట్లాడుతూ నాటి చంద్రబాబు శిష్యుడిగా రేవంత్ రెడ్డి వర్గీకరణ పేరుతో రాజ్యాంగ హక్కులకు భంగం కల్గిస్తున్నాడని అంబేద్కర్ ఆలోచనకు తూట్లు పొడిచే ఈ రాజ్యాంగ వ్యతిరేక విదానాలనను ఎండగట్టడానికి మాలలు ఏకం కావాలని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం కోరారు

# బీజేపీ కార్మిక, రైతు, కూలీ వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా నేడుజైల్ భరో

**కామారెడ్డి, ఆగస్టు 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



జైల్ బరో కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లాలో జయప్రదం చేయాలని కార్మిక కర్షకులకు సిఐటియు కామారెడ్డిజిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ పిలుపు ఇచ్చారు. బీజేపీ అనుసరిస్తున్న కార్మిక రైతాంగ, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే పోరాటమే ఆగస్టు 10 జైల్ భరో అని పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేటికరణ చేసి, భూములను బడా పెట్టుబడిదారులకు అప్పగించే విధంగా కఠిన చట్టాలను రూపొందించిందని విమర్శించారు. రైతాంగ తీవ్ర ప్రతిఘటన పోరాటాల ద్వారా మూడు నల్ల చట్టాలను యూనియన్ ప్రభుత్వం వెనక్కు తీసుకుందని, కానీ ఇప్పుడు మళ్లీ వాటిని దొడ్డి దారిన తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. నూతన విత్తన సవరణ బిల్లు ద్వారా రైతాంగం తీవ్ర నష్టపోతున్నదని, పండించే పంటకు భరోసా ఉండదని తెలిపారు. విదేశాలతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పంద పేరుతో స్వదేశీ వ్యవసాయాన్ని పూర్తిగా నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.పార్లమెంట్ లో రైతాంగ సమస్యల గురించి చర్చించకుండా పెండింగ్ లో ఉన్న బిల్లులను ఆమోదింపజేసుకునే సమావేశంగా మార్చారని విమర్శించారు.ప్రజలకు ఉపాధిని దూరం చేసే విధంగా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చారని, తద్వారా ఉద్దేశపూర్వకంగా దేశాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేశారని విమర్శించారు. కార్మిక వర్గ పోరాటాలకు అడ్డుకట్ట వేసేందుకు కార్మికులపై నిరంకుశత్వాన్ని కొనసాగించేందుకు తీసుకువచ్చిన కార్మిక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే ఈ జైల్ భరో కార్యక్రమంలో కార్మికులు,రైతులు వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు వెంకట్ గౌడ్ మోతిరామ్ దొడ్లే మోహన్ దశరథ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొత్త నరసింహులు వెంకటి భాస్కర్ సిఐటియు నాయకులు ముధం అరుణ్ రాజనర్సు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**ముథోల్:ఆగస్టు09(తెలంగాణ పత్రిక)**

ముథోల్ మండలం ఎడ్‌బిడ్ గ్రామంలో నాయక్‌పోడ్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే పలు కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆదివాసీ ఉద్యమ వీరుడు కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదివాసీల హక్కుల కోసం కొమురం భీమ్ చేసిన పోరాటాన్ని, ఆయన స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్ చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నిమ్మపోతన్న, ఉప సర్పంచ్ నాయక్ పొడ్ సంఘం సభ్యులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143